ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 11, అక్టోబర్ 2026 16 పేజీలు




వివరాలు లోపలి పేజీల్లో...

## పూల పండుగ షురూ..

ప్రకృతిని పూజిస్తూ.. సంస్కృతిని చాటుతూ.. పూల పండుగ

మహిళా శక్తిని ప్రపంచానికి పరిచయం చేస్తూ..

తొమ్మిది రోజుల సంబురం..



లోతట్టులో అక్రమ సాగు



# పెదవాగు.. దురాక్రమణ

## ట్యాంక్‌బెడ్ ప్రాంతంలో విచ్చలవిడి వ్యవసాయం

- ఆంధ్రా వలసలతో హద్దుమీరిన దౌర్జన్యం
- పొగాకు వంటి వాణిజ్య పంటలసాగుకు దందాయిజం
- దశాబ్దాల కాలంగా ఇదే సమస్య
- పట్టించుకునే నాథుడు లేదు
- ఇరిగేషన్ నోటీస్‌లు బేఖాతర్

అశ్వారావుపేట/ప్రభాతవార్త

వేలాది కుటుంబాలకు అన్నం పెట్టిన పెదవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ పరిస్థితి హీన స్థితికి చేరుకున్నది. రెండేళ్ళ క్రితం సంభవించిన వరదలకు దీని తలభాగమే తెగినేలమీద పడింది. ప్రధాన కట్ట ముక్కచెక్కలైంది. పునరుద్ధరణకు ఏకంగా రూ.100 కోట్లకు పైగా అవసరపడటం., అందునా పొరుగున ఆంధ్రా సర్కార్ ఆర్థికవాటా అనివార్యం వంటి పాలనాపర విఘ్నాల మూలంగా ఈ అన్నంగిన్నె భవిష్యత్తు దాదాపు అంతర్ధానమైంది. ఇదిలా ఉంటే ఏదో తాత్కాలిక ఉపశమనం కోసం రింగ్‌బండ్ నిర్మించి రిజర్వాయర్లో కాస్తో కూస్తో నీరు నిలుపుకునేందుకు ఆయకట్టు రైతాంగం ఓపక్క నానా తంటాలు పడుతుంటే.,లోతట్టు మొత్తాన్నీ స్వార్ధపరులు కొందరు ఆక్రమించి అక్రమ సాగు చేస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. జామాయిల్, పొగాకు వంటి

2వ పేజీలో...




# లైఫ్ కేర్‌లో జీవితం భద్రం

సొంత ఇంటి ని మరిపిస్తున్న " లైఫ్ కేర్"

లైఫ్ కేర్ వైద్యశాలనుఆదరిస్తూ అభిమానిస్తున్న ప్రజలు

సామాన్య కుటుంబం నుంచి వైద్య రంగంలోకి డాక్టర్ ఖాసిం



సత్తుపల్లి అక్టోబర్ 10

ప్రభాతవార్త

వైద్య నారాయణో హరి అన్నట్లు, వైద్యుడు దేవుడితో సమానం అన్న మాట. ఆ మాట అక్షరాల నిరూపిస్తున్నారు కాకర్లపల్లి రోడ్ లోని లైఫ్ కేర్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ ఖాసిం ఎండి జనరల్ మెడిసిన్ (అపోలో హాస్పిటల్). అతి సామాన్య కుటుంబం నుంచి కష్టపడి పట్టుదలతో చదివి వైద్య వృత్తిని సాధించి

సీఎస్‌లో...

# సైబర్ క్రైమ్ కేసుల్లో.. కీలక డొంక కదిలిందా..?

- "వార్త " కథనంతో కేసులో కీలక మలుపు
- వెయ్యి కోట్ల సైబర్ నేరం కేసులో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో,సిట్ మెరుపు దాడులు!
- కీలక నిందితుల ఇళ్లలో సోదాలు.
- బెంజ్ కార్ తో సహా 17 వస్తువుల స్వాధీనం.
- రూ.375 కోట్ల లావాదేవీలపై ప్రత్యేక దృష్టి.
- సైబర్ క్రైమ్ సొమ్ముతో బొప్పన నాగప్రసాద్ విలాస జీవితం.?

## సైబర్ క్రైమ్ కేసుల్లో కొత్తకోణం శీర్షిక కథనం...



16వ పేజీలో...

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన,సుమారు రూ.1000 కోట్ల సైబర్ నేరం కేసులో భాగంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్ ) శుక్రవారం సత్తుపల్లి లోని కీలక నింది తుల నివాసాలపై ఆకస్మిక సోదాలు నిర్వహించారు.

గత నెల సెప్టెంబర్ 8న సైబర్ క్రైమ్ కేసుల్లో కొత్తకోణం శీర్షిక వార్తాపత్రిక కథనం ప్రచురించింది. అసలు సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులే నిందితులా..? అంతిమంగా సైబర్ క్రైమ్ కేసుల్లో లబ్ధి పొందింది ఎవరు..? కొన్ని అకౌంట్లో ఉన్న భారీ లావాదేవీలు ఇప్పటివరకు వెల్లడించలేదని,

# వ్యవసాయ రంగానికి... "కరెంట్ షాక్" !!

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పంటలకు పెరిగిన సాగు నీటి అవసరం
- 4,200 వ్యవసాయ కనెక్షన్లు.. 1,150 ట్రాన్స్‌ఫార్మర్లు
- "వరంగల్ కార్పొరేట్ కార్యాలయం మెసేజ్‌తోనే సరఫరా"
- డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం



సీఎస్‌లో...

## పెదవాగు దురాక్రమణ

### మొదటి పేజీ తరువాయి..

వాణిజ్య పంటలు పండించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే చెర్వు ట్యాంక్‌బెడ్ ఏరియాని దుక్కిదున్ని సాగుకు సిద్ధం చేశారు. ఈభాగం ఒండ్రు వల్ల సారవంతం అవుతుంది. అందువల్ల సాగు వ్యయం పూర్తిగా తగ్గడమే కాకుండా ఉత్పత్తుల నాణ్యత సమృద్ధిగా ఉంటుంది. అందుకనే ఈ లోతట్టుమీద స్వార్థపరుల కన్ను పడుతున్నది. ఎవరు అడ్డొచ్చినా ఆగకుండా తమవని తాము చేసుకుపోతున్నారు. ఈ పర్యవసానలపై స్థానిక రైతాంగం కన్నెర్ర చేస్తున్నది. ఆ దౌర్జన్యాన్ని అడ్డుకోవాలని రాష్ట్ర ఇరిగేషన్ పెద్దలకు విజ్ఞప్తులు పంపుతున్నది. దశాబ్దాల తరబడి లోతట్టులో ఇలా వ్యవసాయం చేస్తే రిజర్వాయర్ నీటి నిల్వశాతం ఏఏటికాయేడు గణనీయంగా తగ్గిపోయి.,ఆయకట్టుకి చేటు కలిగిస్తుందని వారు వాపోతున్నారు. ఇదే విషయాన్ని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఇరిగేషన్‌కి ఇదేం కొత్తకాదు. ఇంతకుముందు ఎన్నోసార్లు ఇలాంటి ఫిర్యాదులు వారికి అందాయి. అసలామాటకొస్తే వీళ్ళకిక్కడ తెలియని కొత్తసంగతులేమీ లేవు. వారికళ్ళముందే దురాక్రమణ పర్వం నిర్భీతిగా సాగుతున్నా చెవులూ కళ్ళూ మూసుకుని తలదించుకోక తప్పని దుస్థితి వారిది. ఈమాట అంటే ఆ శాఖాధిపతులకు కోపం రావచ్చు గానీ.,వారికి రావాల్సింది కోపం కాదు...పౌరుషం. నిజం... ఈ మాట వాడటానికి మేము వెనుకాడటం లేదు. అందుకు కారణాలను మళ్ళీ మళ్ళీ చెప్పాలంటే వినేవారికి విసుగురావచ్చుగానీ..,అశ్వారావుపేట ఇరిగేషన్ సబ్‌డివిజన్ వారు ఈ లోతట్టు వ్యవసాయాన్ని ఆపాలని.,అందుకు బాధ్యులైన వారికి ఇంతకుముందు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చారో వారి మనసుకే తెలుసు. పదుల సంఖ్యలో అవి ఉంటాయి. అయినా ఈరోజుదాకా ఈ దుర్మార్గాన్ని ఎందుకు అడ్డుకోలేకపోయారో వారే చెప్పాలి. దీన్ని బట్టి చూస్తే ఆక్రమణదారులు బలవంతులయినా అయుండాలి. లేదా ఇరిగేషన్ చేతగానితనమైనా అయుండాలి. ఒకవేళ రెండూ నిజమైనా నీటిపారుదల అనేది ఓ ప్రభుత్వ పాలనాంగం. వ్యక్తికన్నా ఈ వ్యవస్థ గొప్పది. ఇక్కడ వీరికి చేతగానిదంటూ ఏమీ ఉండదు. అందుకే పౌరుషం రావాలని అన్నది. ముందు నోటీసులతో సంజాయిషీలడుగుతారు. వినకపోతే పోలీస్ సహకారంతో కఠిన చర్యలకు పాల్పడతారు. వీరిని అడ్డుకునేవారెవరూ ఉండరు. మీరెందుకిలా చేస్తున్నారని ప్రశ్నించే పరిస్థితే ఉత్పన్నం కాదు. పైగా సమాజం నుంచి ప్రశంసలు అందుతాయి. మరియితే ఇరిగేషన్ వారికి ఈ మాత్రం తెలియదనుకోలేం. ఇక్కడే అనేక అనుమానాలు సహజంగానే బయటికొస్తాయి. ఇరిగేషన్‌ది చేతకానితనం కాదనీ.,ఆక్రమణదారులతో మరేలాంటి అవగాహనలున్నాయో తెలియదనీ.,ఇలా రకరకాల నీలాప నిందలు వారిమీద పడుతున్నాయి. ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. మీనమేషాలు లెక్కిస్తే ఆ అక్రమంలో మీకూ వాటాలున్నాయనే తీవ్ర విమర్శలు సమాజం వైపునుంచి రాకముందే మీ నిజాయితీని నిరూపించుకోవాలి. ఇదేం చిన్నవిషయం కాదు. పెద్దఎత్తున విస్తీర్ణంలో పెదవాగుకు చెందిన ఆస్థిని మింగేస్తున్నారు. "ఇది మీది మాది మనందరిదీ". తక్షణం యాంత్రాంగం నిద్రలేచి "జూలు విదల్చాలి". నిబంధనలకు విరుద్ధంగా సాగుకు సిద్ధం చేసిన పెదవాగు ఆస్థిని కాపాడాలని ఒక్క రైతులే కాదు ఈ ప్రాంత ప్రజలంతా ముక్తకంఠంతో ఇరిగేషన్ వారికి చేతులు జోడించి మరీ ప్రాధేయపడుతున్నారు సుమీ.

# సుజాతనగర్‌కు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

**జీవో 187తో రూ.8.75 కోట్ల నిధులు..**

**నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఉచిత ఆంగ్ల**

**విద్యయిర్‌పోర్ట్ సాధిస్తాం..**

**నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు**

**సుజాతనగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** సుజాతనగర్ మండల కేంద్రానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. జీవో నంబర్ 187 ద్వారా పాఠశాల అభివృద్ధికి రూ.8.75 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో విద్య అందించనున్నట్లు పేర్కొన్నా రు. శనివారం సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడారు. పాఠశాలలో అత్యాధునిక సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, క్రీడా మైదానాలు, ఇతర మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తామన్నారు. మరో నాలుగైదు రోజుల్లో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. తొలుత రాష్ట్ర సిలబస్‌తో ప్రారంభించి, భవిష్యత్తులో సీబీఎస్‌ఈ సిలబస్ ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కొత్తగూడెం ప్రాంతానికి ఎయిర్‌పోర్ట్ సాధించేదుకు పట్టుదలకుండా కృషి చేస్తామని కూనంనేని స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలు, భూసేకరణలో జాప్యం వల్ల ప్రాజెక్టు ముందుకు సాగలేదని తెలిపారు. నాయకులగూడెం నుంచి సుజాతనగర్ వరకు సెంట్రల్ లైటింగ్‌తో నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు, పాత పంచాయతీ కార్యాలయ స్థలంలో మోడల్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామన్నారు. మహిళలకు గృహ పరిశ్రమల ద్వారా 300 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. స్థానికంగా కూరగాయలు, మిర్చి సాగు అధికంగా ఉన్నందున కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలున్నాయని తెలిపారు. సుజాతనగర్ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకుడు నాగ సీతారాములు, మేయర్ మూడ్ గణేష్, డీఈఓ వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ లాల్ సింగ్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు,నాయకులు పాల్గొన్నారు.

## స్టెమ్‌స్పార్క్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం అక్టోబర్ 10, ప్రభాత వార్త:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో పూల పండుగ బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా ఆడపిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సాంస్కృతిక కళలతో మహా కాళి అమ్మవారి వేషాధారణలతో కనులవిందుగా ప్రకృతి పరవసించేలా సంబరాలు అంబరాన్నంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించడం




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లా డుతూ, తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుండి సాంప్రదా యకంగా జరుపుకుంటున్నామని, తెలంగాణలో అన్ని కుటుంబాల లోని ఆడపడుచులు వారి అన్నదమ్ములు కలకాలం ఆనందంగా జీవించాలని కోరుతూ తంగేడూ, బంతి, చేమంతి ఇంకా వివిధ రకాల పూలను బతుకమ్మగా పేర్చి, గౌరమ్మను ప్రతిష్ఠించి 9 రోజుల పాటు జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ కె.సురేష్, ఉపా ధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యా ర్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గరీబ్‌పేటలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**87 వాహనాలపై జరిమానాలు..**

**30 మద్యం సీసాలు స్వాధీనం**

**మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు: డీఎస్పీ ఆదినారాయణ**

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.



కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు కొనసాగిన ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 68 ద్విచక్ర వాహనాలు, 19 త్రిచక్ర వాహనాలు కలిపి మొత్తం 87 వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా 30 ఐఎంఎఫ్‌ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు డీఎస్పీ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోడిపందాలు, పేకాట, జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను తెరవవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీఐలు యాసీన్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, శ్రీలక్ష్మితో పాటు పోలీసు అధికారులు, సుమారు 120 మంది సిబ్బంది పాల్గొన్నారు.



## నారాయణ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం అక్టోబర్ 10, ప్రభాతవార్త:** నారాయణ జూనియర్ కళాశాల వీడియోస్ కాలనీ క్యాంపస్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నులు కళాశాల అధ్యాపకురాల్లు,డీన్ శ్రీకాంత్ సార్, ప్రిన్సిపల్ నాగేశ్వ రావు కళాశాల అధ్యాపకులు అందరూ బతుకమ్మ విశిష్టతను వివరిం చారు. బతుకమ్మ తెలంగింటి ఆడపడుచుల ఆరాధ్యమని తెలిపారు. ఎంగి లి బతుకమ్మను అందరూ కలిసి చాలా ఆనందంగా ఉత్సాహంగా బతుక మ్మ పాటలకుకలిసి ఆటలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి ని గెలిపించండి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి పిలుపు**

**ఖమ్మం అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ,భారతదేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి అనంతరం మన తెలంగాణ రాష్ట్రీయగీతాన్ని, జాతీయ గీతాన్ని ఆలపించి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మట్టా రాఘమయి దయానంద్, మాలోత్ రాందాస్ నాయక్ , కోరం కనకయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు కంకణ బద్దులై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి ని గెలిపించాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య,మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకలల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాలరెడ్డి,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,టి పి సి సి ప్రధాన కార్యదర్శి బేబీ స్వర్ణకుమారి,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దిబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంజనీ కుమార్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, ఆసిఫ్, విప్లవ కుమార్, యాసిన్ మరియు జిల్లా, నగర కాం గ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తా పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి

**కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

మీ బిడ్డగా వస్తున్న పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా నన్ను ఆదరించండి అని ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కోరారు. తన స్వగ్రామైన కామేపల్లి మండలం పాత లింగాల లోని తన నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమమే తనను గెలిపిస్తాయని అన్నారు. మూడు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పాటు తన కుటుంబానికి ఉన్న ఆదరణ తనకి కలిసి వస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ఓటర్ నమోదు



కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ మహా యజ్ఞంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ మూడు జిల్లాల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం తో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు తన విజయానికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, కాంగ్రెస్ నాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, మద్దినేని నరసింహారావు, భాషా నాయక్, ఆలోత్ శివ, కిన్నెర నాగయ్య, చామంతుల విశ్వనాథం, దొడ్ల వేణు, దిండిగల శబరినాథ్, అజ్మీర రాందాస్ నాయక్, ఏనూటి శ్రీను, ఇట్ట శ్రీనివాస్, తోటకూరి శ్రీనివాసరావు, దేవేండ్ల నాగేశ్వరరావు, బోడ రాజేష్, గుగులోత్ గోపి, బానోత్ మహేష్, రెడబోతు సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి లక్షా 50 వేల విరాళం

**తల్లాడ అక్టోబర్ 10 ప్రభాత వార్త**

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడపా అనిల్ 1,50,000 విరాళం అందజేశారు ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఆలయ అభివృద్ధికి తన వంతు కర్తవ్యం గా అందజేయడం జరిగిందని



తెలిపారు ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్ మీరా కళ్యాణ వెంకటేశ్వర్లు కళ్యాణం శ్రీను వీరబాబు గోగుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**దుమ్ముగూడెం :ప్రభాత వార్త (అక్టోబర్ 10)**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ఏకే నగర్ గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనగర్ కాలనీ గ్రామానికి చెందిన పొడుతూరి నవీన్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి నవీన్ లక్ష్మీనగరం వైపు నుండి ద్విచక్ర వాహనంపై శ్రీనగర్ కాలనీ వెళుతున్న క్రమంలో చర్ల వైపు నుండి ఎదురుగా వస్తున్న ఇసుక టిప్పర్ ఢీ కొట్టింది దీంతో అతను కిందకి పడిపోగా తలకు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి నవీన్ కాలు విరిగింది దీంతో స్థానికులు అతన్ని దుమ్ముగూడెం పి హెచ్ సి కి తరలించారు అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు జరిగిన రోడ్డు ప్రమాదంపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## లారీ కి ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

ఖమ్మం నగరంలోని లారీ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో శనివారం తన లారీకే తాడుతో ఉరి వేసుకునిఓ ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మూడు నెలల లారీ ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదని, లారీని స్వాధీనం చేసుకుంటామని ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు బెదిరింపులకు గురి చేయడంతో మనస్థాపనతో తట్టుకోలేక అరవపల్లి వెంకన్న లారీకి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ ఘటన నగరంలో సంచలనం రేకెత్తించింది. లారీ యజమాని అర్వపల్లి వెంకన్న శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని, ఫైనాన్స్ సంస్థల వేధింపులను నిరసిస్తూ లారీ ఓనర్లు, డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించారు. ఫైనాన్స్ సంస్థల దౌర్జన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాల్వంచలో యువతి అదృశ్యం..

### తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు

### ఆసుపత్రికి వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాని యువతి

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పూసల తండాకు చెందిన నుంసావత్ విగ్నేశ్వరి (25) అదృశ్యమైనట్లు ఆమె తండ్రి నుంసావత్ మత్రూ (49) పాల్వంచ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 29న ఉదయం 10 గంటల సమయంలో ఆరోగ్యం బాగోలేదని, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుంటానని ఇంట్లో చెప్పి విగ్నేశ్వరి బయటకు వెళ్లింది. సాయంత్రం అయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి పరిసరాల్లో, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. కోడిపుంజుల వాగు గ్రామానికి చెందిన లకావత్ రాంప్రసాద్ (26) గత కొన్ని రోజులుగా తన కుమార్తె వెంట పడుతున్నట్లు తెలిసిందని, అతడే మాయమాటలు చెప్పి తీసుకెళ్లి ఉండవచ్చని తండ్రి అనుమానం వ్యక్తం చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.14 కోట్ల రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

కోట్లాది రూపాయల నిధులు మంజూరై, టెండర్ ప్రక్రియ పూర్తయి, శంకుస్థాపన కూడా జరిగినా రోడ్డు నిర్మాణ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడంపై బీజేపీ జిల్లా నాయకుడు పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి శ్రీనివాస కాలనీ వరకు రూ.14 కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో చేపట్టనున్న రెండు లైన్ల రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. సుమారు ఆరు నెలల క్రితమే టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌ను ఖరారు చేశారని, మూడు నెలల క్రితం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం విచారకరమన్నారు. గుంతల రోడ్డుతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే, శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలిక మరమ్మతులతో కాలం వెళ్లదీయడం ఏమిటని నిలదీశారు. మరమ్మతులకే ఖర్చు.. శాశ్వత పరిష్కారం ఎప్పుడు? రోడ్డుపై గుంతలు ఏర్పడిన ప్రతిసారీ మరమ్మతుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సి వస్తోందని వెంకటేశ్వర్లు విమర్శించారు. టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి ఉంటే పదేపదే గుంతలు పూడ్చాల్సిన పరిస్థితి వచ్చేది కాదన్నారు. కోట్లాది రూపాయలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు నిలిచిపోవడానికి కారణాలేమిటో అధికారులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## పినపాకలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తల్లాడ అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పినపాక గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలతో కలిసి సర్పంచ్ గుర్రం శ్రీను ఉపసర్పంచ్ స్వరూప రాణి బతుకమ్మ ఆడారు మొదటి రోజు డ్వాక్రా మహిళలు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

## మర్లపాడు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవా ర్త**

తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మర్లపాడు ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో అలరించారు. ప్రధానోపా ధ్యాయులు భుక్యా సోమ్లా నాయక్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని, పిల్లల్లో తెలంగాణా సంస్క ృతి, సాంప్రదాయం పై అవగాహన పెంచడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆర్ చిన్న కృష్ణా , సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి వెంకటయ్య పరామర్శించిన ఎమ్మెల్యే మట్ట

**తల్లాడ అక్టోబర్ 10 ప్రభాతవార్త**



మండల పరిధిలో అన్నారుగూడెం కు చెందిన తుమ్మలపల్లి వెంకటయ్య ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతుండగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమై దయానంద్ పరామర్శించారు అడిగి తెలుసుకున్నారు సందర్భంగా విశ్రాంతి అవసరమని గుర్తు చేశారు ఎమ్మెల్యే వెంట గొడుగునూరు లక్ష్మిరెడ్డి గోవింద్ శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ పసుమర్తి చందర్రావు పాల్గొన్నారు

## చేయూత లబ్ధిదారుల దరఖాస్తుల తనిఖీ

**తల్లాడ అక్టోబర్ 10 ప్రభాతవార్త**



చేయూత పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను డిప్యూటీ సీఈవో పొన్నూరి శ్రీ ని వా స రా వు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ మేరకు నూతనకల్ లక్ష్మీపురం గూడూరు కుర్నవల్లి గ్రామాల్లో స్వయంగా లబ్ధిదారుల గృహాలకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక సమర్పించనున్నారు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారుల జాబితాపై కఠినంగా వ్యవహ రించడంతో జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో రాండంగా పత్రాలను పత్రాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సెక్షన్ ఇంచార్జ్ నాగేశ్వరావు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు




# ఎస్సై, పోలీస్ ఉచిత శిక్షణకు 297 మంది హాజరు

## మెరిట్ ఆధారంగా 100 మంది గిరిజన అభ్యర్థుల ఎంపిక

**భద్రాచలం, అక్టోబర్ 10(ప్రభాత వార్త):**

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎస్సై, పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు గిరిజన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్ తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాలు, డీడీ ట్రైబల్



వెల్ఫేర్ అధికారి చందన సూచనల మేరకు శనివారం భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి, ఏటీడీఓ చంద్రమోహన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 321 మంది గిరిజన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 297 మంది హాజరయ్యారని వెల్లడించారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థుల్లో మెరిట్ ప్రాతిపదికన 100 మందిని ఉచిత శిక్షణకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమేష్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి ఏవో రామకృష్ణారెడ్డి, సిబ్బంది రమణమూర్తి, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు ఆత్మ రామచంద్రస్వామి ఆలయం ముస్తాబు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 10)**



దుమ్ముగూడెం మండల కేంద్రం దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన వేంచేసి ఉన్న పరమ శివ నందీశ్వర శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాల నడుమ ఉన్న శ్రీ శ్రీ ఆత్మ రామచంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి 7 వ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అవుతున్నట్లు నిర్వా ఉత్సవాల నిర్వహణ కమిటీ తెలిపింది అందుకు దేవాలయం ముస్తాబవుతుంది శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాధాతలు దుమ్ముగూడెం మండలం బుర్రవేముల గ్రామ వాస్తవ్యులు బోర శ్రీనివాస్ రెడ్డి వెంకటలక్ష్మి ్మ దంపతులు వారి పెద్ద కుమారుడు శివ సంతోష్ జ్యోతిర్మయి దంపతులు చిన్న కుమారుడు ప్రవీణ్ ఆర్థిక సహాయం తో ఇచ్చిన అమ్మవారి విగ్రహంతో పాటు నవరాత్రులు అఖండ దీపారాధన పూజాసామాగ్రిని ఉత్సవాల కమిటీకి అందించారు వారిని వారి కుటుంబ సభ్యులను శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు అన్నివేళలా కాపాడాలని కోరుకుంటున్నారు ఈ దుర్గా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఈ నవరాత్రులలో బతుకమ్మ వేడుకలు నిర్వహించుటకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు భక్తులు మహిళలు ముత్తైదువులు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గా పరమేశ్వరి బతుకమ్మ అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి కరుణ కటాక్షాలు పొందాలని యూత్ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం పట్ల హర్షం

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 10)**

తిరుమల తిరుపతి దేవస్థానములు ఆంధ్రప్రదేశ్లోని వైజాగ్ రిషికొండ అమరావతి తరహాలోని నిర్మించిన శ్రీ వెంకటేశ్వర టిటిడి ఆలయాలు తెలంగాణలోని ఖమ్మం అల్లిపురం పరిసర ప్రాంతం 200 ఎకరాల్లో 113 కోట్ల రూపాయలతో టీటీడీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర ఆలయమును నిర్మించేందుకు నిధులు మంజూరు చేసినందుకు దుమ్ముగూడెం మండలం లక్ష్మీ ్మనగరం గ్రామానికి చెందిన టీటీడీ హిందూధర్మ ప్రచార పరిషత్ ధార్మిక ఆధ్యాత్మిక కళాకారుడు ధర్మాచార్య పిలక నాగేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు ఈ నెల 12న జరిగే ఆలయ భూమి పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ తిరుపతిగాఆలయం ప్రసిద్ధి పొందుతుందని భావితరాలకు ధార్మిక ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతుందని నాగేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు విశేషంగా కృషి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుతో ఈ ఆలయం నిర్మాణం సుశాధ్యమైనదని ఆయన తెలిపారు ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెద్దలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు



## ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌కు 86 మంది గిరిజన విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం, అక్టోబర్ 10(ప్రభాత వార్త):**



ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనేందుకు గిరిజన సంక్షేమ శాఖ క్రీడా పాఠశాలలకు చెందిన 86 మంది విద్యార్థినీ విద్యార్థులు శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. క్రీడల్లో పాల్గొనేందుకు విద్యార్థులకు అనుమతి మంజూరు చేయడంతోపాటు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. కాచనపల్లి క్రీడా పాఠశాల నుంచి 43 మంది బాలికలు, కిన్నెరసాని క్రీడా పాఠశాల నుంచి 43 మంది బాలురు పీడీలు, పీఈటీలు, ఏఎస్వోల సమక్షంలో హైదరాబాద్‌కు పయనమయ్యారు. ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి విలువిద్య క్రీడాకారులను ప్రత్యక్షంగా చూసే అవకాశం విద్యార్థులకు లభిస్తుందని పీవో పేర్కొన్నారు. ఇది గిరిజన విద్యార్థుల్లో విలువిద్యపై ఆసక్తిని పెంచడంతోపాటు భవిష్యత్తులో ఉన్నత స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. విద్యార్థులకు అనుమతితోపాటు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందనకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విలువిద్యను ప్రోత్సహిస్తూ గిరిజన యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు సహకరిస్తున్న ఏపీఎల్ చైర్మన్, ఏపీఎల్ బృందం, ఉమ్మడి ఖమ్మం జిల్లా విలువిద్య సంఘానికి క్రీడా అధికారి గోపాలరావు, ఏఎస్వో వెంకటనారాయణ, సోయం నాగేశ్వరరావు, రాంబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రాడ్యుయేట్ బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

### ఎమ్మెల్సీ ఓటర్ల పేర్లను నమోదు చేసిన మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్

**ఖమ్మం టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త.**



మార్చి నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో బాగంలో పట్టభద్రులు ఓటర్ల లను ముస్తఫా నగర్ ప్రాంతంలో 23 వ డీవిజన్ మాజి కార్పొరేటర్ బి.ఆర్. ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో ఓటర్ల పేర్లను నమోదు చేసినట్లు మాజీ కార్పొరేటర్ షేక్ మక్బుల్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో డీవిజన నాయకులు ఇలియాస్ పాష, ఎస్.కె. మునాప్, అజ్జూ,లాల, ఎస్.కె కరిముల్లా, ఎస్ డి. జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ఈవిద్యలో తెలంగాణకు మరిన్ని ఛానళ్లు

### ఉపాధ్యాయులకు ప్రత్యేక సామర్థ్య పెంపు శిక్షణ

### శిక్షణకు ఎంపికై పాల్గొన్న దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు మోహన్ కుమార్

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 10)**



దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన డిజిటల్ విద్యను అందించాలనే లక్ష ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీఎం ఈవిద్య డిటిహెచ్ టీవీఛానళ్ల విస్తరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కీలక అడుగులు వేస్తోంది ఇందులో భాగంగా టిషాట్ విద్యాశాఖ తెలంగాణ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ (సిఐఈటి) ఎన్ సి ఈ ఆర్ టి న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ఈ విద్య డిటిహెచ్ టీవీ ఛానల్ పేరుతో నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని టి షాట్ ప్రధాన కార్యాలయంలో అక్టోబర్ 6 నుండి 9వ తేదీ వరకు నిర్వహించారు ఈ శిక్షణకు దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ లోనున్న పెద్దపాడు ఎంపీపీ ఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ఎంపికై శిక్షణ పొందాడు ఈ చానల్స్ విషయం ఉపాధ్యాయులందరూ విరివిగా ప్రచారం చేయాలని ప్రతి ఒక్కరు ఈ చానల్స్ ని యూట్యూబ్ లో సబ్స్క్రైబ్ చేసుకునేలాగా చూడాలని విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ కూడా సబ్స్క్రైబ్ చేసుకునేలా చూడాలని టీ షర్ట్ సీఈ ఓ విజ్ఞప్తి చేశారు. ఈ ఛానళ్లు డి టి హెచ్ లో ఎటువంటి రుసుము లేకుండా పూర్తి ఉచితంగా అలాగే యూట్యూబ్ లో కూడా అందరికీ అందుబాటులో ఉంటాయి కేవలం పాఠశాల విద్యార్థులకే కాకుండా ప్రీప్రైమరీ అంగన్వాడీ స్థాయి నుండి ప్రారంభించి పాఠశాల విద్య ఉన్నత విద్య నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉద్యోగులకు సైతం ఉపయోగపడే విధంగా అన్ని స్థాయిల కంటెంట్ ను ఈ ఛానళ్ల ద్వారా అందించాలని ప్రభుత్వం భావిస్తోంది అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా టాలెంట్ ఉన్న ఉత్సాహవంతులైన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారితో నాణ్యమైన కంటెంట్ తయారు చేయించాలనే లక్ష ్యంతో ఈ శిక్షణను నిర్వహించారు ఈ నాలుగు రోజుల శిక్షణలో వీడియో ప్రొడక్షన్, స్క్రిప్ట్ రైటింగ్ ఏ ఐ టూల్స్ వినియోగం ఎడిటింగ్ కాపీరైట్ తదితర అంశాలపై ఎన్ సి ఈ ఆర్ టి నిపుణులు ప్రొఫెసర్ అభయ్ కుమార్ డా. రాజేష్ పటేల్ బినీతారాయ్ తదితరులు శిక్షణ ఇచ్చారు

**ప్రశంసా పత్రాల ప్రదానం:** శిక్షణ విజయవంతంగా ముగిసిన సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాదులో నిర్వహించిన ముగింపు వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను సాఫ్ట్ నెట్ టి షాట్ నెట్వర్క్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బోండాన్స్పల్లి వేణుగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ తరపున ఎస్ ఈ ఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్ సంయుక్తంగా అందించారు

**జిల్లాకు గర్వకారణం:** ఈ ప్రతిష్టాత్మక శిక్షణా కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఎస్ జి టి ఉపాధ్యాయుడు (గణితం) మళ్ళ మోహన కుమార్ ఎంపికై నాలుగు రోజుల శిక్షణను పూర్తి చేసి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు జిల్లా నుండి ఎంపికైన అతి కొద్ది మంది ఉపాధ్యాయులలో ఆయన ఒకరు కావడం విశేషం ఈ సందర్భంగా మోహన కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న నూతన సాంకేతిక అంశాలను విద్యార్థులకు చేరవేసి తెలంగాణ విద్యా ఛానళ్ల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు

# ఖమ్మం కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 10: (ప్రభాతవార్త)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను వ్యవసాయ, మార్కెటింగ్, ఇతర సంబంధిత శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. వివిధ రకాల సహజసిద్ధమైన పూలతో బతుకమ్మ లలను పేర్చి, వాటిని పూజిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని ఉద్యోగులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మను ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ



ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందని, తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించే గొప్ప వేడుక అని తెలిపారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల నిర్వహణ:ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు నిర్దేశించిన శాఖల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజుల వారీగా బతుకమ్మ వేడుకల నిర్వహణ బాధ్యతలను వివిధ శాఖలకు కేటాయించినట్లు తెలిపారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన సంబరాలు రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని వివరించారు.

**పర్యావరణహితంగా వేడుకలు నిర్వహించాలి.**

బతుకమ్మ వేడుకల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, సహజసిద్ధమైన పూలు, పర్యావరణహిత వస్తువులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. చెరువులు, నిమజ్జన ఘాట్ల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, బతుకమ్మ పండుగను సంప్రదాయ వైభవంతో, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం చేపట్టిన బతుకమ్మ వేడుకల్లో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, కలెక్టరేట్ కేర్ టేకర్ వెంకన్న, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే వారికే పట్టం

## ప్రలోభాలకు లొంగని ఆర్టిసి కార్మికులు

## విజయం బాధ్యతను మరింత పెంచింది.

## ఎంప్లాయిస్ యూనియన్ అభినందన సభలో బాగం

**ప్రభాతవార్త గాంధీ చౌక్ అక్టోబర్ 10.**

ఆర్టిసి కార్మికులు పని చేసే వారికే పట్టం కట్టారని తమ పక్షాన కష్ట కాలంలో ఎవరు నిలబడ్డారో ఎవరు హక్కుల కోసం పోరాడారో వారికే గుర్తింపు ఎన్నికల్లో ఓటు వేశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. అధికార పార్టీకి తొత్తు సంఘాలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కార్మికులు లొంగలేదని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఎంప్లాయిస్ యూనియన్



కూటమి అభినందన సభ శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రావి శివరామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ అనేక దశాబ్దాల ఆర్టిసి చరిత్రలో అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మొదలు ఇప్పటి వరకు అధికార పార్టీ ఏనాడు ఆర్టిసి గుర్తింపు ఎన్నికల్లో జోక్యం చేసుకోలేదన్నారు. ఏకంగా రాష్ట్ర క్యాబినెట్ ఏర్పాటు చేసి కార్మికులను వంచించిన ఒక నాయకున్ని అడ్డుపెట్టుకుని సొంత సంఘాన్ని సైతం పక్కకు నెట్టి కాంగ్రెస్ పార్టీ అడ్డదారిన ఓ తొత్తు సంఘానికి గుర్తింపునిచ్చేందుకు ప్రయత్నించిందన్నారు. మంత్రులు, ఎంఎల్ఎలు, పిసిసి అధ్యక్షుడు సైతం ప్రచారంలో పాల్గొన్న కార్మికులు మాత్రం పనిచేసే సంఘానికి గుర్తింపు నిచ్చారన్నారు. 50 శాతానికి పైగా ఓట్లు తెచ్చుకుని ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ కూటమి విజయ ఢంకా మోగించిందని ఈ విజయం యూనియన్ బాధ్యతను మరింత పెంచిందని హేమంతరావు తెలిపారు. ప్రతి రీజియన్కు కోట్ల రూపాయలను వెదజల్లారని ప్రలోభం తారాస్థాయికి చేరిన కార్మికులు నిష్పక్షపాతంగా ఓటు వేశారని ఆయన తెలిపారు. ప్రధానంగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను సజావుగా కార్మికులకు అన్యాయం జరగని రీతిలో విలీనం జరగాలని హేమంతరావు సూచించారు. కార్మికులకు అండగా సిపిఐ, ఏఐటియుసి పనిచేస్తాయని ఆయన తెలిపారు. సభ అనంతరం సిపిఐ, ఏఐటియుసి నాయకులు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు బిఎస్ రెడ్డి, పిల్లి రమేష్, సిపిఐ, ఏఐటియుసి, ఎంప్లాయిస్ యూనియన్ కూటమి నాయకులు మహ్మద్ సలాం, శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, అనిత, గాదె లక్ష్మి శ్రీ నారాయణ, ఎల్ఆర్కేరావు, బుచ్చిబాబు,

# ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు ఉపశమన సంరక్షణ

## యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు.

**ఖమ్మంవైద్య విభాగం,, అక్టోబర్10(ప్రభాత వార్త )**

ప్రపంచ హాస్పిస్ మరియు ఉపశమన సంరక్షణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (బిబిబీ)లోని పాలియేటివ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య




ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ... తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు శారీరక నొప్పి నుంచి ఉపశమనం కల్పించడంతో పాటు, మానసిక ధైర్యాన్ని అందించడంలో ఉపశమన సంరక్షణ సేవలు కీలక పాత్ర పోషిస్తాయని, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడం, వారి కుటుంబాలకు అవసరమైన సహకారం అందించడం ఈ సేవల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌సీడీ సెల్ డీఈఓ నాగేంద్రాచారి, ఎన్. సచినారాయణ, పాలియేటివ్ కేర్ సిబ్బంది అశోక్, సుమలత, సుజాత, నాగమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 10, ప్రభాత వార్త:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఎస్.వి.ఎం. సెంట్రల్ పబ్లిక్ స్కూల్, ఖమ్మంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో కళకళలాడింది. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ , తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు చాలా ప్రాముఖ్యం ఉందని, ఈ కాలంలో దొరికే వివిధ రకాల పూలను వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ ఉమా కిశోర్ , ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్ లో అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 10 ప్రభాత వార్త:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే రావణ సంహార ఘట్టాన్ని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పూల సౌందర్యంతో, పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం రావణ సంహార ఘట్టాన్ని ప్రదర్శించి, ధర్మం, సత్యం, న్యాయం యొక్క ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ, "రావణ సంహారం అనేది ఒక వ్యక్తి అంతానికి సంబంధించిన ఘట్టం మాత్రమే కాదు. అహంకారం, అన్యాయం, అధర్మం వంటి దుష్ప్రవృత్తులపై సత్యం, ధర్మం, న్యాయం సాధించిన విజయానికి ప్రతీక అన్నారు. రావణుడు గొప్ప పండితుడైనా, అహంకారం అధర్మం అతని పతనానికి కారణమయ్యాయి. ఎంతటి జ్ఞానం, శక్తి ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోకపోతే పతనం తప్పదనే సందేశాన్ని ఈ ఘట్టం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి ,ప్రైమరి హెచ్.ఎమ్. మానస , ఇంచార్జెస్ స్నేహ, శ్యామల ఇతర మహిళా ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.






# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు జనసేన శ్రీకారం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 10:**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. వైరా మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల నుంచి ఓటరు నమోదుకు అవసరమైన ధ్రువపత్రాలను సేకరించి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ చేపట్టారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని పార్టీ నాయకులు సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. పట్టభద్రులు తమ ఓటు ద్వారా తమ అభిప్రాయాలను చట్టసభల్లో వినిపించే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఉసికల రమేష్, ఎన్నికల మండల కోఆర్డినేటర్ చలమల విజయ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణప సాయి, యాస రాకేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# అమ్మను కొలిస్తే అంతా శుభమే

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అంతా శుభమే జరుగుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాల్వంచ పట్టణంలోని శివనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ దుర్గా సేవాసమితి (శివనగర్ యూత్ సర్కిల్) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన అమ్మవారి ఆగమన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు పట్టుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి స్వాగతం పలికారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కొత్వాల నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు సంతోష్ రెడ్డి (బబ్లు), శ్రీరాం, సాయి, ప్రకాష్, గణేష్, బేతంశెట్టి విజయ్, చిన్నపండు, ఫణి తదితరులు పాల్గొన్నారు.



# పండగ పూటా బోనస్ కోసం ఎదురుచూపులా ?

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.25 వేలు చెల్లించాలి

## దసరాకు వారం ముందే ఖాతాల్లో జమ చేయాలి..

## ఏఐటీయూసీ డిమాండ్

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



సింగరేణిలో కష్టపడి పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్ చెల్లింపులో జాప్యం చేయడంపై ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం రూ.25 వేల బోనస్‌ను పండుగకు వారం రోజుల ముందే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు కేడబ్ల్యూ క్రిష్టొఫర్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలోని బంగ్లాస్ గేటు వద్ద బోనస్ చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ కార్మికులు ఆందోళన చేపట్టారు. సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కీలకమైనప్పటికీ, బోనస్ చెల్లింపులో వారికి అన్యాయం జరుగుతోందని నాయకులు విమర్శించారు. గతంలో పండుగకు ఒక్కరోజు ముందు కాంట్రాక్టర్ల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో బ్యాంకు సెలవుల కారణంగా చాలామంది కార్మికులకు సకాలంలో అందడం లేదన్నారు. ఈసారి అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా యాజమాన్యం ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. బోనస్ చెల్లింపులో కాంట్రాక్టర్ల వల్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి. రంజిత్, చుక్కయ్య, సురేష్, ఆదిలక్ష్మి ,  ్మ, సుజాత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**లక్ష్మీ  ్మదేవిపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



లక్ష్మీ  ్మదేవిపల్లిలోని వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్, కల్చరల్ విభాగ అధ్యాపకులు సంధ్యా ప్రసాద్, రజిత, దివ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో సందడి చేశారు. ఆటపాటలతో కళాశాల ప్రాంగణం పూలవనంగా మారింది. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్, డీన్ సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మల్లేష్, అకాడమిక్ డైరెక్టర్ కిరణ్, ఏవో ప్రవీణ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# లక్ష్యం.. పట్టుదలే విజయానికి బాట!

## గుడ్ షెఫర్డ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**ములకలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** లక్ష  ్యం, పట్టుదల



ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని, ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు, కుటుంబ నేపథ్యం అడ్డుకావని పలువురు యువతులు పేర్కొన్నారు. ములకలపల్లిలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో తాము సాధించిన విజయాలను, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చేస్తున్న కృషిని యువతులు బాలికలతో పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా అధిగమించాలని పిలుపునిచ్చారు. సమాజంలో సొంత గుర్తింపును సాధించుకోవడానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షి  ంచారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలువేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జానపద గేయాలు, సినిమా పాటలకు బాలికలు సమూహ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సందడి చేశారు. ఆటపాటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. సంస్థ ప్రతినిధులు సిస్టర్స్ ఉదయ, రీమా, దీప్తితో పాటు సిబ్బంది నాగరాజు, బాలరాజు, సుజాత, సంధ్య, నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో బాలికలు హాజరయ్యారు.

# బిజెపి పార్టీ బలోపేతంకు సమన్వయంతో కృషి చేయాలి

## బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జరోత్ వెంకన్న

## పట్టభద్రుల ఓట్లు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలి

## సంక్షేమ పథకాలపై సమీక్ష

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 10(ప్రభాతవార్త):**




భారతీయ జనతా పార్టీ (బిజెపి) అన్నపురెడ్డిపల్లి మండల కమిటీ సమావేశం శనివారం జరిగింది. అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు జుబ్బూరు రమేష్ ఆధ్వర్యంలో రాజాపురం గ్రామంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి బిజెపి పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టరు జరోత్ వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వధినేతగా ప్రజాసేవ నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రయాణం. అక్టోబర్ 07 న 25 సంవత్సరాలు పూర్తయిన మైలురాయిని అభివర్ణించుకున్నారు. బిజెపి పరిపాలనలో నిర్వహిస్తున్న సేవా జ్యోతి. స్వచ్ఛభారత్ కార్యక్రమాలు. ప్రధానమంత్రి ముద్ర యోజన. విశ్వకర్మ యోజన. ఆవాస్ యోజన. ఆయుష్మాన్ భారత్. కిసాన్ సామాన్ నిధి. సూర్యఘర్. వివిధ పథకాల అమలు తీరుపై సమావేశంలో సమీక్ష నిర్వహించుకున్నారు. ప్రధాన కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హుడైన ప్రతి పట్టభద్రుడి ఓటు విలువైనద న్నారు. పట్టభద్రులను గుర్తించి. ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలన్నారు. పార్టీ నాయకత్వం సూచనలను పాటిస్తూ పార్టీ బలోపేతం కోసం సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ యువ మోర్చా భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిలి శ్రీనివాస్. అన్నపురెడ్డిపల్లి మాజీ మండల అధ్యక్షుడు బాలవెంకటరెడ్డి. ప్రధాన కార్యదర్శులు నాగల నరసింహారావు. రాచకొండ వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షుడు బాల్ద సత్యనారాయణ. ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కాకా శివప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గ్లోబల్ చరిత్రలో చారిత్రత్మక సంబరాలు...

**.కొలహాలంగా మారిన బతుకమ్మ సంబరాలు..**
**..దుర్గాదేవి అవతారాల్లో విద్యార్థినుల నృత్యాలు...**
**పలువురిని ఆకట్టుకున్న వైనం....**

చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 10...

. దసరా ఉత్సవాలు బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మండల పరిధిలో నాగులవంచలో శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో చరిత్ర లో చారిత్రత్మకముగా బతుకమ్మ సంబరాలను



ఘనంగా శనివారం నిర్వహించారు.. ఈ



వేడుకల్లో నర్సరీ నుంచి పదో తరగతి వరుకు విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలు, నృత్యాలతో పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినులు దుర్గాదేవి వివిధ అవతారాల్లో అలంకరించుకుని నృత్యం ప్రదర్శనలు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి శరన్నవరాత్రుల తొమ్మిది రోజుల విశిష్టతను ప్రతిబింబించేలా వివిధ రకాల పూలతో బతుకమ్మలను స్వయంగా చిన్నారులే తయారు చేశారు..సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు అమ్మవారి వివిధ రూపాల్లో విద్యార్థినులు ప్రదర్శించిన వేషధారణలు ప్రేక్షకులను విశేషంగా పలువురిని ఆకట్టుకున్నాయిఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుళ్ల దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకుంటూ



తమ సంస్కృతిని కాపాడుతున్నారని వివరించారు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేయడంతో పాటు, మన సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు బతుకమ్మ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పండుగను విద్యార్థులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఇనుకుళ్ల సుధాకర్ రెడ్డి , వాహిని రెడ్డి, తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు, వైస్ ప్రిన్సిపాల్ చాపలమడుగు తిరుపతి రావు ఉపాధ్యాయులు వేల్పుల కోటేశ్వరరావు, సలీమ్, లక్ష్మన్ కృష్ణ, ఉపాధ్యాయనీయులు నాగమణి, త్రివేణి, ఉమా,ప్రవళిక శిరీష, శ్రీ లక్ష్మి, మహేశ్వరీ, రేణుక,సుజాత విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం



మధిర అక్టోబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని లడకబజారులో దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో.. బతుకమ్మ సంబరాలు శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి పెద్ద సంఖ్యలో మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొచ్చారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపు కుంటూ మహిళలు ఆనందంగా గడిపారు. లేడక బజారు ప్రాంతం బతుక మ్మ పాటలు, మహిళల కోలాహలంతో పండుగ శోభను సంతరిం చుకుంది.

## ఆర్టీసీ ఎన్నికల్లో ఐక్య కూటమి విజయంపై కాంగ్రెస్ నేతల సన్మానం

### కార్మికులకు రెండు ఇంక్రిమెంట్లు..

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 10 ప్రభతవార్త:

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఐఎన్‌టీయూసీ సారథ్యంలోని ఐక్య కూటమి నాయకులను కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. శనివారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి మాట్లాడుతూ.. గత పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కార్మికులకు ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా, ఆర్టీసీని ప్రైవేటీకరిస్తారనే ఆందోళనకు గురిచేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికులకు రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వడం, సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే దిశగా చర్యలు చేపట్టడం, రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఐక్య కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకుడు రజాక్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే జానీ పాషా, జిల్లా కార్యదర్శులు ఆంతోటి పాల్, నూకల రంగారావు, భువన సుందర్‌రెడ్డి, జల్లి కిరణ్, చిరంజీవి, చారి, రమేష్, కార్పొరేటర్ కేకే శ్రీనివాస్, జల్లి శ్రీలక్ష్మి, డాక్టర్ స్వప్న, ఎండీ దావూద్‌తో పాటు ఐఎన్‌టీయూసీ-సీఐటీయూ ఐక్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రూ.10.50 కోట్లతో ఏడు రోడ్లకు ప్రభుత్వ అనుమతులు

## భట్టి విక్రమార్క కృషితో గ్రామీణ రహదారులకు మహర్ద

మధిర అక్టోబర్ 10 ప్రభాతవా ర్త

మండల పరిధిలోని మడుపల్లి లోని ఏడు గ్రామాల లింకు రహదారులకు రూ.10.50 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు తెలిపారు. దేశినేనిపాలెం పంచాయతీరాజ్ రోడ్డు నుంచి కేవెల్ రావు రోడ్డు వరకు బీటీ రోడ్డు - 1.1 కి.మీ., రూ.2 కోట్లు. అల్లినగరం రోడ్డు నుంచి తాళ్లూరు అల్లినగరం రోడ్డు వరకు బీటీ రోడ్డు - కి.మీ., రూ.3.75 కోట్లు. ఎర్రచెరువు



నుంచి ఎన్ఎస్‌పీ కాలువ వరకు గ్రావెల్ రోడ్డు1.6 కి.మీ., రూ.90 లక్షలు. దేశినేనిపాలెం పంచాయతీరాజ్ రోడ్డు నుంచి పొలాల వరకు గ్రావెల్ రోడ్డు1 కి.మీ., రూ.65 లక్షలు. అల్లినగరం రోడ్డు నుంచి పొలాల వరకు గ్రావెల్ రోడ్డు 1 కి.మీ., రూ.70 లక్షలు. అల్లినగరం రోడ్డు నుంచి మడుపల్లి-తాళ్లూరు రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు1.8 కి.మీ., రూ.1.50 కోట్లు. బీసీ కాలనీ నుంచి కేవెల్ రావు రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు - 1.7 కి.మీ., రూ.1 కోటి. రహదారులకు అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. మధిర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయిస్తున్న ..ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ..మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా శీను, సామినేని రామనాథం, మోదుగు బాబు, తన్నీరు రామకృష్ణ, జాకీర్ హుస్సేన్ ఉన్నారు.

# రుద్రంపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



## రంగురంగుల బతుకమ్మలతో పాఠశాలలో పండుగ సందడి

రుద్రంపూర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు రుద్రంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. ఎస్ఏ1 పరీక్షల చివరి రోజు



అయినప్పటికీ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యతను వివరించారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలతో పండుగను జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయ గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ప్రజాసేవకు సముచిత గౌరవం మాజీ మంత్రి వెంకట్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కోరం నివాళి

కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశలకు ఘన నివాళి ప్రజా సేవకు సముచిత గౌరవం ఇస్తూ ఖమ్మం- నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని ప్రకటించిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శనివారం కామేపల్లి మండలం కొత్త లింగాల సెంటర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి ప్రజాసేవను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరేం రవి,జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, నాయకులు ఎడ్లపల్లి బాబు, వై.రమేష్, పగిడిపల్లి కాటయ్య, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వార్త



# వ్యవసాయ రంగానికి... “కరెంట్ షాక్“ !!

**పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పంటలకు పెరిగిన సాగు నీటి అవసరం**

**4,200 వ్యవసాయ కనెక్షన్లు.. 1,150 ట్రాన్స్‌ఫార్మర్లు**

**“వరంగల్ కార్పొరేట్ కార్యాలయం మెసేజ్‌తోనే సరఫరా“**

**డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం**

**విద్యుత్ శాఖ ఏఈ రత్నకుమార్**

జూలూరుపాడు, ప్రభాతవార్త

వ్యవసాయ రంగానికి విద్యుత్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఓవైపు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. మరోవైపు పంటలకు అధికమవుతున్న సాగునీటి అవసరాలు.. ఇంకోవైపు పరిమిత వేళల్లోనే విద్యుత్ సరఫరా కావడంతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా జరుగుతుండగా, ఆ సమయంలోనూ తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు “వరంగల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి వచ్చే సందేశాల ఆధారంగా“ సరఫరాను ప్రారంభించడం, నిలిపివేయాలనే సందేశం వచ్చినప్పుడు ఆపడం జరుగుతోందని సమాచారం. మరోవైపు విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రత్నకుమార్ తెలిపారు.

### 4,200 వ్యవసాయ కనెక్షన్లు.. 1,150 ట్రాన్స్‌ఫార్మర్లు!

జూలూరుపాడు మండల పరిధిలోని మూడు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో అధికారికంగా 4,200 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. వీటికి అదనంగా అనధికారికంగా మరికొన్ని కనెక్షన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా అందించేందుకు సుమారు 1,150 ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నట్లు సమాచారం. ఇంత పెద్ద సంఖ్యలో వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండటం, సాగునీటి అవసరాలు పెరగడంతో విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి అధికమవుతోంది. పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఫ్యూజులు ఎగిరిపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసే వరకు మోటార్లు పనిచేయక సాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతోందని వాపోతున్నారు.





### మెసేజ్ వస్తేనే సరఫరా.. మరో మెసేజ్‌తో నిలిపివేత

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా విషయంలో వరంగల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి వచ్చే సందేశాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి వస్తోందని సమాచారం. సరఫరా ప్రారంభించాలనే సందేశం వచ్చినప్పుడు విద్యుత్‌ను ఆన్ చేయడం, నిలిపివేయాలనే సందేశం వచ్చినప్పుడు సరఫరా ఆపడం జరుగుతోందని తెలుస్తోంది. ఈ విధానంలో వ్యవసాయ రంగానికి పగటిపూట మాత్రమే విద్యుత్ అంది స్తున్నారు. పంటలకు నీటి అవ సరాలు పెరుగుతున్న సమయంలో పరిమిత వేళల్లోనే సరఫరా కావడం, తరచూ అంతరాయాలు ఏర్పడటం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. స్థానిక వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సరఫరా వేళలను సమీక్షించాలని రైతులు కోరుతున్నారు.



### పెరుగుతున్న ఎండలు.. పెరిగిన నీటి తిప్పలు

ఇటీవల ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో పంట పొలాల్లో తేమ తగ్గి, సాగునీటి అవసరం అధికమవుతోంది. మండలంలో సుమారు 3 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో మిరప సాగు జరుగుతుండగా, బోరుబావుల ఆధారంగా వరి సాగు కూడా కొనసాగుతోంది. ఈ రెండు ప్రధాన పంటలకు కీలక దశల్లో నీరందించడం అవసరం. విద్యుత్ సరఫరా నిలిచిపోవడం లేదా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వల్ల నీరు పెట్టడం ఆలస్యమైతే పంటల ఎదుగుదల, దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ముందస్తు ప్రణాళికతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు

వ్యవసాయ రంగానికి విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రత్నకుమార్ తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు తలెత్తకుండా శాఖాపరంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా పలు ప్రాంతాల్లో అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నిబంధనల ప్రకారం వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా జరుగుతోందని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా శాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### మూడు సబ్‌స్టేషన్లు.. కీలకంగా మారిన విద్యుత్తు లైన్ల నిర్వహణ

మండల పరిధిలో జూలూరుపాడు, పడమట నర్సాపురం, పాపకొల్లు ప్రాంతాల్లో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో వేలాది వ్యవసాయ కనెక్షన్లకు సరఫరా అందించాల్సి ఉండటంతో ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం, విద్యుత్ లైన్ల నిర్వహణ కీలకంగా మారాయి. అధిక లోడుతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఫ్యూజులు ఎగిరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవాటిని త్వరగా ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట అదనపు సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### 24 గంటల విద్యుత్ సరఫరా కల్పించాలి

వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరా వేళలను పెంచాలని జూలూరుపాడు మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు. పంటలకు అవసరమైన సమయంలో నీరందించేందుకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా కల్పించాలని కోరుతున్నారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవాటిని ఎప్పటికప్పుడు త్వరితగతిన అమర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక



**వికాస్ పాఠశాల ప్రిన్సిపాల్ యార్లగడ్డ. లావణ్య**

**వికాస్ స్కూల్లో ఘనంగా పూల సింగిడి వేడుకలు**



**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

ఖమ్మం వికాస్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా పూల సింగిడి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూలతో కళకళలాడింది. విద్యార్థులు, తల్లిదండ్రులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించి వేడుకలోపాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యార్లగడ్డ. లావణ్య మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. ప్రకృతిని, పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ ఐక్యత సంతోషం, ప్రకృతి ప్రేమను చాటిచెబుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్మార్ట్ కిడ్జ్‌లో హోరెత్తిన బతుకమ్మ సంబరాలు



**తీరొక్క పూల బతుకమ్మలతో ఆడి పాడిన పాఠశాల చిన్నారులు**

**ఖమ్మం, విద్యా విభాగం అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు హోరెత్తాయి. పాఠశాల చిన్నారులు తమ తమ గృహాల నుంచి తీరొక్క రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆ బతుకమ్మలతో పాఠశాల మైదానానికి చేరుకున్నారు. పాఠశాల చిన్నారులు బతుకమ్మలన్నింటినీ పాఠశాల మైదానంలో ఉంచి బతుకమ్మల చుట్టూ వలయాకారంలో చప్పట్లు, తాళాలతో జానపద గేయాలతో నృత్యాలు చేస్తూ ఆడి పాడారు. బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. పాటలతో పాఠశాల ప్రాంగణం అంతా హోరెత్తింది. అదేవిధంగా పాఠశాలల్లో దసరా వేడుకలను వైభవంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అమ్మవారికి మంగళక రంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఆడపడుచులు, చెరువులు, ప్రకృతి మాత విశిష్టతను చాటిచెప్తూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు ప్రపంచవ్యాప్తంగా మన తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు, దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇల్లందు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

పూలతో పూజ.. పాటలతో పరవశం.. ఆటలతో ఆనందం.. ఆత్మీయతలతో అనుబంధంతెలంగాణ నేలపై పూలు పూస్తే ప్రకృతి పరవశిస్తుంది.. ఆ పూలను పేర్చి బతుకమ్మగా కొలిస్తే పల్లెలు పండుగ శోభను సంతరించుకుంటాయి. ఆడబిడ్డల గొంతుల్లో జానపద గీతాలు మార్మోగితే తెలంగాణ సంస్కృతి సజీవంగా కళ్లకు కడుతుంది. పూలను దేవతగా భావించి ప్రకృతిని ఆరాధించే అపురూప సంప్రదాయం బతుకమ్మ. ఇది కేవలం ఒక పండుగ కాదు.. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక.. మహిళల ఐక్యతకు వేదిక.. పల్లె జీవనానికి ప్రతిబింబం.. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనం

### పూలలో ప్రకృతి.. పండుగలో పరమార్థం

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుంది. వర్షాకాలం ముగింపు దశలో ప్రకృతి పచ్చదనంతో కళకళలాడే సమయంలో, పొలాలు, గట్లపై

బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ మీదుగా సద్దుల బతుకమ్మకు చేరుకుంటాయి. ప్రాంతీయ సంప్రదాయాలను బట్టి కొన్ని పేర్లు, ఆచారాల్లో మార్పులు కనిపిస్తాయి. ప్రతి రోజూ మహిళలు పూలను సేకరించి బతుకమ్మలను తయారు చేస్తారు. సాయంత్రం వేళ ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ పాటలు పాడతారు. పూజలు నిర్వహించి కుటుంబాల సంక్షేమాన్ని కోరుకుంటారు. చివరి రోజు సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా అలంకరించి, సంప్రదాయ నైవేద్యాలు సమర్పించి, బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తారు.

### మహిళా శక్తికి.. ఐక్యతకు ప్రతీక



ప్రదాయబద్ధంగా నిమజ్జనం చేస్తారు. ప్రకృతి ఒడిలో పూలను కలిపి, వచ్చే ఏడాది మళ్లీ బతుకమ్మ వేడుకలు రావాలని ఆకాంక్షిస్తారు.

### తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి.. ప్రపంచవ్యాప్త గుర్తింపు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో బతుకమ్మ ప్రజల సాంస్కృతిక అస్తిత్వాన్ని చాటిచెప్పిన ప్రధాన వేదికగా నిలిచింది. తెలంగాణ ప్రజల సంప్రదాయాలు, భాష, యాస, జీవన విధానాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఈ పండుగ విశేష పాత్ర పోషించింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బతుకమ్మ వేడుకలకు మరింత ప్రాచుర్యం లభించింది. తెలంగాణలోని పల్లెలు, పట్టణాలతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు సైతం ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. విద్యాసంస్థలు, మహిళా సంఘాలు, సాంస్కృతిక సంస్థలు నిర్వహించే వేడుకలు యువతరానికి మన సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నాయి.

### ప్రకృతిని కాపాడాలి.. సంప్రదాయాన్ని నిలబెట్టాలి

బతుకమ్మ పండుగలో దాగి ఉన్న అసలైన సందేశం ప్రకృతిని ప్రేమించడం, మహిళలను గౌరవించడం, కుటుంబ సంబంధాలను బలో పేతం చేయడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడం. పూలను పూజించే సంప్రదాయం ప్రకృతి పట్ల బాధ్యతను గుర్తుచేస్తే, సామూహిక వేడుకలు పరస్పర సహకారం, ఆత్మీయతల విలువను తెలియజేస్తాయి. ఆధునిక జీవనశైలిలో సంప్రదాయాలు కనుమరుగవకుండా వాటి వెనుక ఉన్న విలువలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది. స్థానిక పూలను ప్రోత్సహించడం, జానపద పాటలను పరిరక్షించడం, చెరువులను పరిశుభ్రంగా ఉంచడం, వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ద్వారా బతుకమ్మ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చు.

# బతుకమ్మ.. తెలంగాణ ఆత్మగౌరవం

విరబూసే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చడం ఈ పండుగలోని ప్రత్యేకత. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో వరుసలుగా బతుకమ్మను అలంకరిస్తారు. పైభాగంలో గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. పూలను పూజించడం వెనుక ప్రకృతి పట్ల కృతజ్ఞతాభావం దాగి ఉంది. ప్రకృతి ప్రసాదించిన వనరులను గౌరవించడం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించడం బతుకమ్మ సంప్రదాయంలో అంతర్భాగాలు. మనిషి మనుగడకు ప్రకృతే ఆధారమనే సందేశాన్ని ఈ పండుగ తనదైన శైలిలో చాటిచెబుతుంది.

### తొమ్మిది రోజులు.. తొమ్మిది ప్రత్యేకతలు

బతుకమ్మ వేడుకలు సాధారణంగా మహాలయ అమావాస్యతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు కొనసాగుతాయి. దసరాకు ముందు వచ్చే సద్దుల బతుకమ్మతో ప్రధాన వేడుకలు ముగుస్తాయి. ఒక్కో రోజుకు ఒక్కో పేరు, ఒక్కో ప్రత్యేకత ఉండటం ఈ పండుగ విశిష్టత. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే వేడుకలు అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల

బతుకమ్మ పండుగలో మహిళలదే ప్రధాన పాత్ర. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వయోభేదాలు మరిచి అందరూ ఒకచోట చేరి వేడుకల్లో పాల్గొంటారు. కుటుంబ బాధ్యతలు, నిత్యజీవితపు ఒత్తిళ్ల నుంచి కొంత సమయం కేటాయించుకుని ఆటపాటలతో ఆనందాన్ని పంచుకుంటారు. ఈ పండుగ మహిళలకు తమ భావాలను వ్యక్తపరిచే సాంస్కృతిక వేదికగా నిలుస్తుంది.

### జానపద గీతాల్లో జీవన సౌందర్యం

బతుకమ్మ పాటలు తెలంగాణ జానపద సాహిత్యానికి అపురూప సంపద. తరతరాలుగా మహిళల నోటిమాటగా సాగుతున్న ఈ పాటల్లో పల్లె జీవనం, ప్రకృతి అందాలు, కుటుంబ అనుబంధాలు, సామాజిక పరిస్థితులు ప్రతిబింబిస్తాయి. స్థానిక భాష, యాస, సామెతలు, సంప్రదాయ పదప్రయోగాలు ఈ పాటలకు ప్రత్యేక ఆకర్షణను తీసుకొస్తాయి. పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల నిత్యజీవితంలో భాగంగా కొనసాగుతున్న జానపద సాహిత్యాన్ని భావితరాలకు అందించడంలో బతుకమ్మ కీలక పాత్ర పోషిస్తోంది. నేటి ఆధునిక కాలంలోనూ బతుకమ్మ పాటలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయంటే వాటిలోని జీవన సత్యాలు, ఆత్మీయతలు, తెలంగాణ మట్టి పరిమళమే కారణం. అందుకే బతుకమ్మ పండుగను ఒక సాంస్కృతిక ఉత్సవంగానే కాకుండా జానపద కళలు, సాహిత్య పరిరక్షణకు వేదికగా చూడాలి.

**ప్రకృతిని పూజిస్తూ.. సంస్కృతిని చాటుతూ.. పూల పండుగ**

**మహిళా శక్తిని ప్రపంచానికి పరిచయం చేస్తూ..**

**తొమ్మిది రోజుల సంబురం.. తరతరాల వారసత్వం**

### సద్దుల బతుకమ్మ.. సంబురాలకు ముగింపు

తొమ్మిది రోజుల వేడుకల్లో సద్దుల బతుకమ్మకు విశేష ప్రాధాన్యత ఉంది. ఈ రోజున మహిళలు పెద్ద బతుకమ్మలను పేర్చి, పూజలు నిర్వహించి, సంప్రదాయ వంటకాలను నైవేద్యంగా సమర్పిస్తారు. సాయంత్రం వేళ గ్రామాలు, పట్టణాల్లోని బహిరంగ ప్రదేశాలు మహిళల సందడితో కళకళలాడుతాయి. బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ, ఆటలతో ఉత్సాహంగా గడిపిన అనంతరం సం

### పూల పండుగ కాదు.. తెలంగాణ ఆత్మగౌరవం

బతుకమ్మ అంటే పూల పేర్పు మాత్రమే కాదు.. ప్రకృతి ఆరాధనకు ప్రతిరూపం

బతుకమ్మ అంటే ఆటపాటల సంబురం మాత్రమే కాదు.. మహిళల ఐక్యతకు ప్రతీక

బతుకమ్మ అంటే తొమ్మిది రోజుల వేడుక మాత్రమే కాదు.. తరతరాల తెలంగాణ సంస్కృతికి వారధిపూలలో ప్రకృతి పరిమళం.. పాటల్లో పల్లె జీవనం.. ఆటల్లో ఆడబిడ్డల ఆనందం.. సంప్రదాయాల్లో తెలంగాణ ఆత్మగౌరవం కలగలిసిన అపురూపమైన పండుగ బతుకమ్మ. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ, ప్రకృతిని పరిరక్షిస్తూ, మహిళల గౌరవాన్ని చాటుతూ బతుకమ్మ పండుగను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

# లైఫ్ కేర్ లో“... జీవితం భద్రం

**సొంత ఇంటి ని మరిపిస్తున్న “ లైఫ్ కేర్“....**

**లైఫ్ కేర్ వైద్యశాలనుఆదరిస్తూ అభిమానిస్తున్న ప్రజలు...**

**సామాన్య కుటుంబం నుంచి వైద్య రంగంలోకి డాక్టర్ ఖాసిం....**

**సత్తుపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త**

వైద్య నారాయణో హరి అన్నట్లు, వైద్యుడు దేవుడితో సమానం అన్నమాట. ఆ మాట అక్షరాల నిరూపిస్తున్నారు కాకర్లపల్లి రోడ్ లోని లైఫ్ కేర్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ ఖాసిం ఎండి జనరల్ మెడిసిన్ (అపోలో హాస్పిటల్). అతి సామాన్య కుటుంబం నుంచి కష్టపడి పట్టుదలతో చదివి వైద్య వృత్తిని సాధించి తన జన్మనిచ్చిన ప్రాంతంలో హాస్పటల్ ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని తపనతో ప్రైవేట్ వైద్యశాలను ఏర్పాటు చేసుకొని అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజల నుండి శభాష్ అనిపించుకుంటున్న డాక్టర్ ఖాసిం. సామాన్య కుటుంబంలో జన్మించి వైద్య రంగంలో ఎండి జనరల్ మెడిసిన్ (అపోలో హాస్పటల్ )స్థాయి ఉన్నత చదువులు చదివి హాస్పటల్ప్రా రంభిస్తున్నామని చెప్పగానే రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్లు పిలవంగనే ప్రారంభానికి విచ్చేసి హాస్పటల్లో వారి చేతుల మీదుగా ప్రారంభించి హాస్పటల్ దిగ్విజయంగా నడవాలని మంత్రి, ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించారు. వారి ఆశీర్వచనాల అనుగు ణంగా ఏడాదికాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొని పట్టణంతోపాటుచుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆదరా భిమానాలను లైఫ్ కేర్ హాస్పటల్ పొందుతూ వస్తుంది.

### హాస్పటల్ ప్రత్యేకతలు....

ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉన్న లైఫ్ కేర్ హాస్పటల్ లో 20 బెడ్లు తో, అనుభవజ్ఞులైన దాదాపు పదిమంది యువతి, యువకులతో, సెంట్రలైజేడ్ ఆక్సిజన్, ఐ సి యు, ల్యాబ్ టెస్టులు, వెంటి లెటర్స్, ఎమర్జెన్సీ కి కావలసిన అన్ని అవకాశాలు ఈ హాస్పటల్లో డాక్టర్ ఖాసీంపొందుపరిచారు. ఇటీవల సిపిఆర్ చేసి వెంటిలేటర్ మీద కేసునీ పెట్టిమనిషినిబ్రతికించారు. సంపూర్ణ ఆరోగ్యానికి నమ్మకమైన చిరునామాగా లైఫ్ కేర్ హాస్పిటల్ కొనసాగుతుంది అనుటలో అతిశయోక్తి లేదు. ఈ హాస్పిటల్ లో బీపీ, షుగర్, థైరాయిడ్, డయాబెటిక్ ఫుట్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా, విష జ్వరాలు, మొదలగు అన్ని రకాల వ్యాధులు, తోపాటు పాముకాటు, తేలుకాటు, అన్ని రకాల పాయిజన్ కేసులు, కరెంట్ షాక్ కేసులు కాలిన గాయాలు ప్రత్యేక చికిత్సలు అందించనున్నారు. అలాగే గుండెపోటు, గుండెకు సంబంధించిన వ్యాధులు, ఆయాసం ఉబ్బసం, నిమోనియా, టిబి, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, తలనొప్పి, ఫిట్స్, పక్షవాతము, అరచేతులు, అరికాళ్ళు, తిమ్మిర్లు, మంటలు ఇతర నరాల సంబంధించిన వ్యాధులు, కీళ్ల నొప్పులు, కీళ్ల వాతం, మెడ నొప్పి, నడు నొప్పి, మోకాళ్ళ నొప్పులు, నరా లు లాగుట, కాళ్ల తిమ్మిర్లు, కిడ్నీకి సంబంధించిన తదితర వ్యాధులు పట్ల చికిత్సలు నిర్వహిస్తున్నారు.



### కాకర్లపల్లి వాసులకు ఫ్రీ ఓపి... వైద్యంలో రాయితీ....

మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన అతి సామాన్య కుటుంబమైన షేక్ హుస్సేన్, రహీమున్నీసా కు ఇద్దరు కుమారులు, ఇద్దరిలో పెద్దవాడైన షేక్ ఖాసిం కష్టపడి ఉన్నత చదువులు చదివి వైద్యరంగంలో ఎండి జనరల్ చదివి ప్రత్యేక హాస్పిటల్ ఏర్పాటు చేసుకున్నారు. తల్లి రహీ మున్నిషాఇప్పటికే మధ్యాహ్నం భోజనం వర్కర్ గానే పనిచేస్తుంది. జన్మనిచ్చిన పురిటి గడ్డ రుణం తీర్చుకోవాలని భావంతో కాకర్లపల్లి గ్రామ వాసులకు ఓపి ఫీజు, అందరికీ ఉచితంగా, వైద్య పరీక్షల విషయంలో కొంత రాయితీ కూడా గ్రామ వాసులకి ఇస్తున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ ఖాసిం ప్రభాతవార్తకు వివరించారు. ఇదే కాకుండా తల్లి మధ్యాహ్నం భోజనం వర్కర్ గా పని చేస్తున్నందుకు గాను తల్లి కోరిక మేరకు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్నం భోజనం వర్కర్ల మహిళలకు ఉచిత హెల్త్ కార్డులు అందించి వారికి ఈ హాస్పటల్లో వైద్య సేవలో ఉచితంగా అందించటానికి డాక్టర్ ఖాసిం ఆ హెల్త్ కార్డులను కూడా ముద్రించి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద చేతుల మీదుగా అందించటానికి సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఈ హాస్పటల్ కొచ్చిన రోగులులను హాస్పటల్ సిబ్బంది, తో పాటు డాక్టర్ ఖాసిం ఆప్యాయంగా పలకరింపులతో రోగులు సంతోషం వ్యక్తం చేయటం విశేషం. హాస్పటల్ లో వైద్యం కోసం చేరిన ప్రతి రోగిఇంటికన్నా,సుశీ ,శుభ్రతకు పెట్టింది పేరుగా హాస్పటల్ నెలకొందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేయటం గమనార్హం.

### లైఫ్ కేర్ హాస్పిటల్ కే సుదూర ప్రాంతాల నుంచి రాక.....

వివిధ రకాల వ్యాధులు బారిన పడి హాస్పటల్లో చేరిన ప్రతి రోగిని ఆరోగ్యం అంతగాకుదుటపడేంతవరకు డాక్టర్ ఖాసిం, వారి సిబ్బంది చంటి పిల్లాడి నీ చూసినట్టు చూడటం ఈ హాస్పటల్లో యొక్క ప్రత్యేకత. అందుకే ఈ హాస్పటల్ కు సుదూర ప్రాంతాలైన భద్రాచలం, సారపాక, బూర్గంపాడు, దుమ్ముగూడెం, కూనవరం, గ్రామాల తోపాటు, సత్తుపల్లి పట్టణంతోపాటు చుట్టుపక్క గ్రామాలైన దమ్మపేట, అశ్వారావుపేట, ఏం సూరు, పెనుబల్లి, తదితర మండలాల వాసులు లైఫ్ కేర్ హాస్పిటల్ కు రావడం జరుగుతుంది. హైదరాబాద్, ఖమ్మం, విజయవాడ, తదితర పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పటల్లో లక్షల్లో అయ్యే రోగాలను సైతం ఈ లైఫ్ కేర్ హాస్పటల్లో వేల రూపాయల్లోనే వ్యాధులు నయం చేయటం రోగులకు ఈ హాస్పటల్ ప్రత్యేకతగా నిలిచింది.

# మణుగూరు ఏరియా వార్షిక ప్రణాళికపై సమీక్ష

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ అధ్యక్షతన శనివారం స్థానిక జీ ఎం కార్యాలయ సమావేశ మందిరంలో 2027-28 వార్షిక కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలు, యంత్ర పరికరాల లభ్యత, బొగ్గు నాణ్యత పెంపు మరియు ఉత్పత్తి వ్యయ నియంత్రణపై విస్తృతంగా సమీక్షించారు. గనుల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన



డంపర్లు, దోజర్లు, క్రషర్లు, పంపింగ్ పరికరాలను సమకూర్చుకోవడంతో పాటు సర్ఫేస్ మైనర్ సాంకేతికతను వినియోగించి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని అన్నారు. అలాగే ఓసీ2 విభాగంలో నీటి తొలగింపు సామర్థ్యాన్ని పెంచడం, పాత యంత్రాల అంతరాయాలను తగ్గించడం, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై చర్చించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని జీఎమ్ సూచించారు. ఈ సమావేశంలో జీఎం (ఓ పీ పీ ). దేవేందర్, జీఎం (ఐఈఎం ) నరసింహా రావు, జీఎం (ఓసీపీఎస్ ) ఎలీషా, జీఎం (క్వాలిటీ ) . ముజాందర్, ఏజీఎం . వెంకయ్య, ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## గోపిరెడ్డికి రేగా కాంతారావు పరామర్శ



అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 10: అశ్వాపురం మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, సూదిరెడ్డి గోపిరెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని శ్రీకర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆసుపత్రికి వెళ్లి గోపిరెడ్డిని పరామర్శించారు.ఈ సందర్భంగా గోపిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## దుమ్ము నివారణకు చర్యలు చేపట్టాలి

### - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి





మణుగూరు, ప్రభాతవార్త అక్టోబర్ 10: సింగరేణి యాజమాన్యం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దని, వెంటనే దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ... మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిలోని రైల్వే బ్రిడ్జి, కనకదుర్గమ్మ గుడి వద్ద నుండి మల్లెపల్లి ఓసికి వెళ్లే మూలమలుపు వరకు వాహనాల రాకపోకలతో విపరీతమైన బొగ్గు దుమ్ము లేస్తోందన్నారు. దీనివల్ల బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుమ్ము పీల్చడం వల్ల ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి రోడ్డును శుభ్రం చేయించడంతో పాటు నిరంతరం వాటర్ స్ప్రే చేయించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఆందోళనలు తప్పవని ఆయన తెలిపారు

## మణుగూరులో నేడు 1 కేఎం రన్

మణుగూరు, ప్రభాతవార్త అక్టోబర్ 10: బీఆర్ఎస్ పార్టీ హయాంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని వదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల ఉదయం 6:00 గంటలకు మణుగూరులో 1కేఎం రన్నింగ్‌కి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ రన్ మణుగూరు సురక్ష బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పట్టణ యువత, విద్యార్థులు, క్రీడాభిమానులు, పట్టణవాసులు మరియు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కోరారు.

## టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల బ్రోచర్ ఆవిష్కరణ



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం క్లబ్‌లో వచ్చే డిసెంబర్ 26, 27, 28 తేదీలలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 7వ మహాసభలకు సంబంధించిన ఆహ్వాన సంఘం బ్రోచర్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులో శనివారం ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా రంగ సమస్యలపై మహాసభల్లో లోతైన చర్చలు జరుపుతామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా అధ్యక్షులు బి. మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ డి. దాసు, జిల్లా కార్యదర్శి బి. రాము, జిల్లా సోషల్ మీడియా సభ్యులు బి. మంగీలాల్, అశ్వాపురం మండల ప్రధాన కార్యదర్శి ఈ. చంద్రు, మణుగూరు మండల ఉపాధ్యక్షులు ఎస్కే మీరా హుస్సేన్, తోట విజయలక్ష్మి, ఈ. నాగేశ్వరరావు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల్లో స్టాల్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

### మణుగూరు ఏరియా ఏజీఎం (పర్సనల్ ) ఎస్ రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10:



సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 20న మణుగూరు ఏరియా పీ వీ కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో నిర్వహించనున్న దసరా సంబరాలు 2026ను పురస్కరించుకొని వేడుకల ప్రాంగణంలో తినుబండారాలు, ఇతర స్టాల్స్ ఏర్పాటుకు ఆసక్తి గల వ్యాపారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కంపెనీ నిబంధనలకు అనుగుణంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలనుకునే మణుగూరు ఏరియాలోని ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను జీఎం కార్యాలయాలలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో అందజేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9951210143 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## గౌతంపూర్ 8 ఇంక్లైన్ కాలనీలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం

రుద్రంపూర్ అక్టోబర్ 10 ప్రభాతవార్త..



గౌతంపూర్ 8 ఇంక్లైన్ కాలనీలో తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో



బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. దీంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

బయ్యారం,ప్రభాతవార్త,అక్టోబర్10: బయ్యారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ మొదటి రోజైన "ఎంగిలిపూల బతుకమ్మ" వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే మహిళలు,యువతులు తంగేడు, గునుగు,బంతి, చామంతి తదితర రకరకాల పూలను సేకరించి,అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వేదికల వద్దకు తీసుకెళ్లారు.గౌరమ్మను మనసారా కొలుస్తూ.."గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో" అంటూ మహిళలు, యువతులు బతుకమ్మలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ

పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 10



.దసరా నవరాత్రి వేడుకల లో భాగంగా తొలిరోజు శనివారం అంగరంగ వైభవంగా మొద లైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మహిళలు, యువ తులతో ఆటపాటల తో మండల వ్యాప్తంగా వాడవాడల ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగలో తొలిరోజైన ఎంగిలిపూల బతుకమ్మతో గ్రామంలో పూల జాతర మొదలైంది.మహాలయ అమావాస్య రోజున జరుపుకునే ఈ వేడుకలో గ్రామ మహిళలు,ఆడబిడ్డలు సంప్రదాయ దుస్తులు ధరించి,తంగేడు, గునుగు, బంతి, చామంతి,తామర, రకరకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. గ్రామలలోని దేవాలయల ప్రాంగణంలో ఆడబిడ్డలంతా కలిసి బతకమ్మ గద్దెలను తయారుచేసి, గౌరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మల చుట్టూ చేరి,బతుకమ్మ పాటలు పాడుతూ,కోలాటం వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. పూలను దైవంగా పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతాయని ప్రతీక. కార్యక్రమంలో మహిళలు, యువతులు, ప్రజలు పాల్గొంటున్నారు.

# ఈఎంసిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### ఆటపాటతో హోరెత్తిన కాలనీలు

### హాజరైన చైర్పర్సన్ పి అనిత

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:**

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా అవార్డులలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం





సాయంత్రం ఎంగిలిపూల బతుకమ్మ పేరుతో మహిళలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. తిరక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలతో కాలనీ ప్రధాన సెంటర్ల వద్ద ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. 23వ వార్డు ఇందిరమ్మ కాలనీలో జరిగిన వేడుకలకు ఈఎంసి చైర్పర్సన్ పోకబత్తిని అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మల వద్ద తులసి చెట్టును నాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాట కార్యక్రమంలో పాల్గొని నృత్యాలు వేసి సంతోషంగా పండుగలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ యావత్ ప్రపంచంలోనే పూలను పూజించే సాంప్రదాయం తెలంగాణలోనే ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో సైతం బతుకమ్మ వేడుకలను సంబరంగా, సంఘ జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక వార్డు మహిళలు. కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పూలనే దేవతలుగా కొలిచే పండుగ..

### ప్రకృతికి పట్టాభిషేకం బతుకమ్మ

### ఆడపడుచుల ఆత్మీయతకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా పూల పండు గ

### కొత్తగూడెంలో ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**కొత్తగూడెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

పూలను పేర్చి.. ప్రకృతిని పూజించి.. పాటలతో పలకరించి.. ఆడపడుచుల ఆత్మీయతను చాటే బతుకమ్మ పండుగ తెలంగాణ



సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలనే పూజా వేదికగా మార్చి, గౌరమ్మను కొలిచే ఈ పండుగ మహిళల జీవితాల్లో ఆనందాన్ని నింపడమే కాకుండా, తరతరాలుగా వస్తున్న



తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతోంది. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఒకచోట చేరి సంప్రదాయ పాటలు పాడుతూ గౌరమ్మకు పూజలు నిర్వహించారు. ఆటపాటలతో వీధుల్లో పండుగ సందడి నెలకొంది. కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రకృతితో మమేకమయ్యే పండుగ..బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతిరూపం. వర్షాకాలం ముగింపు దశలో విరబూసే స్థానిక పూలతో



బతుకమ్మలను పేర్చడం, వాటిని గౌరమ్మ స్వరూపంగా భావించి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. పూల అందాలు, జానపద గీతాలు, సామూహిక వేడుకలు పర్యావరణంపై ప్రేమను, ప్రకృతి పట్ల కృతజ్ఞతను ప్రతిబింబిస్తాయి. ఆడపడుచుల ఐక్యతకు వేదిక..బతుకమ్మ పండుగ మహిళలను ఒకచోట చేర్చి కుటుంబ బంధాలను, స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆడపడుచులు పుట్టింటికి చేరి వేడుకల్లో పాల్గొనడం ఈ పండుగలోని ప్రత్యేకమైన ఆత్మీయతకు నిదర్శనం. తరతరాలుగా వస్తున్న పాటలు, ఆటలు, పూజా సంప్రదాయాల ద్వారా



తెలంగాణ వారసత్వం కొత్త తరాలకు చేరుతోంది. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగలో ప్రతి పువ్వుకూ ఓ ప్రత్యేకత.. ప్రతి పాటకూ ఓ భావం.. ప్రతి వేడుకలోనూ ఓ ఆత్మీయత దాగి ఉన్నాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబరాలు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా కొనసాగనున్నాయి.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్10, ప్రభాతవార్త:**

తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతికగా నిలిచే బతుకమ్మ పండుగ మహబూబాబాద్ జిల్లాలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో వైభవంగా ప్రారంభమైంది. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు, ఆడబిడ్డలు నూతన వస్త్రాలు ధరించి ప్రకృతిలో దొరికే తంగేడు, గునుగు, గుమ్మడి, మందార, బీర, గోరంట తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి నేత్తిన ఎత్తుకొని శోభాయాత్రగా సమీపంలోని చెరువులు, ఆలయాల్లోకి తీసుకెళ్లి ఒక్కచోట పేర్చి బతుకమ్మల చుట్టూ ఆడిపాడి చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఆలయాలన్ని



మహిళలతో కిటకిటలాడాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిజాం చెరువు, వేణుగోపాల స్వామి ఆలయం, బ్రహ్మంగారి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మను ఘనగా ఆడిపాడారు.




## ఏజెన్సీ పాఠశాలల్లో జీవో 25 నిలిపివేయాలి

## గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి




**ఇల్లందుఅర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం అమలు చేస్తున్న జీవో 25ను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ ఉపాధ్యాయుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇల్లందులో నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల సర్దుబాటు వల్ల ఏజెన్సీ పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారుతున్నాయని, దీంతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రత్యేక నిబంధనలు రూపొందించి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని, ఆదివాసీ యువతకు ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలని, 24 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు ఉన్నత హోదా కల్పించాలని కోరారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, గతంలో నియమితులైన ఉపాధ్యాయులకు వేతన సవరణ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నూతన మండల కమిటీల ఎన్నిసమావేశం అనంతరం ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఇల్లందు మండల అధ్యక్షుడిగా కొడెం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆరెం రామకృష్ణ, గుండాల మండల అధ్యక్షుడిగా కొర్స ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా కల్తీ రామకృష్ణ, ఆళ్లపల్లి మండల అధ్యక్షుడిగా యాప నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా ఈసం రవీందర్‌రావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా, రాష్ట్ర నాయకులతో పాటు వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూడిదగడ్డలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని బూడిదగడ్డలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. స్థానిక మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు.



బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో బూడిదగడ్డలో పండుగ వాతావరణం నెలకొంది.



# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**దమ్ముపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** దమ్ముపేట పోలీస్ స్టేషన్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలన్నారు. పలు కేసుల వివరాలను తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్టేషన్‌లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. ఆధునిక సాంకేతిక వ్యవస్థ పోలీసింగ్ వెబ్ అప్లికేషన్లపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రావర్టీని పరిశీలించి వాటి భద్రత,నిర్వాహన పై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డయల్ 112 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా మహిళ కార్యదర్శిగా పద్దం విజయలక్ష్మి



**దమ్ముపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్ముపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పద్దం విజయలక్ష్మి ని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా మహిళా కార్యదర్శిగా ఎన్నికమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పూణెం శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో ప్రకటించారు. జిల్లా మహిళా కార్యదర్శిగా ఎన్నికైన పద్దం విజయలక్ష్మి ని మాట్లాడుతూ తన జాతి కోసం హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఈ అవకాశం కల్పించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత ఇనాం భూములకు న్యాయం చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బాధితుల వినతి



**దమ్ముపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** భూమిలేని దళితులకు నిజాం ప్రభుత్వం కేటాయించిన ఇనాం భూములు ఆక్రమణకు గురయ్యాయని, తమకు న్యాయం చేయాలని కోరుతూ ముష్టిబండ గ్రామానికి చెందిన సుమారు 30 మంది దళిత బాధితులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దమ్ముపేట మండలం ముష్టిబండ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 114/3/8, 114/2, 114/2/1, 114/1లలో సుమారు 80 ఎకరాల భూమిని నిజాం ప్రభుత్వం భూమిలేని దళితులకు కేటాయించినట్లు బాధితులు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. అయితే, ఆ భూములు ఆక్రమణకు గురికావడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. శనివారం అశ్వారావుపేటకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బాధితులు కలిసి తమ సమస్యను వివరించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన మంత్రి, సమస్యను పరిగణనలోకి తీసుకుని దళితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.ఇనాం భూముల సమస్యను పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని ముష్టిబండ గ్రామ దళిత బాధితులు కొలికపొగు కాంత రాజు, దాంట్ల మహేష్ , మధు,కోలిక పోగు జగపతి రావు, ధర్మరాజు, బొబ్బిలి జగన్నాథం, మంత్రి పొంగులేటిని కోరారు.

## అయ్యప్ప స్వామి శాశ్వత సేవా కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

### హాజరైన సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై జీనత్ కుమార్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 10:** అయ్యప్ప స్వామి శాశ్వత సేవా కమిటీ, అమావాస్య అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాదానమనే స్ఫూర్తితో ప్రతి నెలా అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి శాశ్వత సేవ, అమావాస్య అన్నదాన ట్రస్ట్ సేవాభావాన్ని చాటుతోంది. ఈ కార్యక్రమానికి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి , సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పోలీస్ అధికారులను సన్మానించారు. ఆధ్యాత్మిక భావనతో పాటు సామాజిక బాధ్యతను మేళవిస్తూ కొనసాగిస్తున్న ఈ సేవా కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతి నెలా అన్నదానం నిర్వహించడం ట్రస్ట్ సేవా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. భక్తులు, దాతలు, సేవాభిమానుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే మరింత మందికి సేవ చేసే అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బండారు వెంకటేశ్వరరావు, మహంకాళి గోపాలకృష్ణ, ఇజ్జాడ మురళి, ఉడత నగేష్, రవి, సాయిల లక్ష్మణరావు, ఆదిమల్ల భార్గవ్, సాయిల నరేందర్, దూపుగుంట్ల సత్యనారాయణ, పెండ్యాల శాంతారాం, తిప్పర్తి శివ, వేముల నాగేశ్వరరావు, చల్లా జనార్ధన్, వీరన్న కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సుజాతనగర్‌కు విద్యావెలుగు !

### తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

### పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య

### సహకరించిన ప్రజాప్రతినిధులకు టీపీసీసీ నేత నాగ సీతారాములు కృతజ్ఞతలు

**కొత్తగూడెం అక్టోబర్ 10 ప్రభాత వార్త:** సుజాతనగర్ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను చేరువ చేసే దిశగా కీలక ముందడుగు పడింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్‌కు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడంతో స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నిర్ణయం ఊతమివ్వనుంది. పాఠశాల మంజూరుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు**

తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైన సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుజాతనగర్‌కు పాఠశాలను మంజూరు చేయించడంలో సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని నాగ సీతారాములు పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన పునాది పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే చొరవతో ప్రాంతానికి ప్రయోజనం**

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవతో సుజాతనగర్‌కు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పరిణామమని ఆయన అన్నారు. ఈ పాఠశాల వల్ల సుజాతనగర్‌తో పాటు కొత్తగూడెం, పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.



## సీతారామ కాలువ నిర్వాసితులకు న్యాయం చేయాలి

### రీ సర్వే నిర్వహించి హద్దులు గుర్తించాలి

**దమ్ముపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంతో భూములు కోల్పోతున్న ఆదివాసీ నిర్వాసితులకు ప్రభుత్వం తక్షణమే పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని నిర్వాసితుల సంఘం నాయకుడు కారం శ్రీరాములు డిమాండ్ చేశారు. మండలం జగ్గారంలో శనివారం నిర్వహించిన నిర్వాసిత రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నోటీసులు ఇవ్వకుండా సంతకాలు: ప్రాజెక్టు అధికారులు రైతులకు ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా సంతకాలు సేకరిస్తున్నారని కారం శ్రీరాములు ఆరోపించారు. అధికారులు పనుల కోసం నేరుగా గ్రామానికి వచ్చి భూములు కోల్పోతున్న నిర్వాసితులను భయాభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ సర్వే నిర్వహించి సరైన హద్దులు గుర్తించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు అర్హులైన నిర్వాసితులందరికీ పూర్తిస్థాయి పరిహారాన్ని చెల్లించిన తర్వాతే పనులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. నిర్వాసితుల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినా ఆశించిన పరిష్కారం లభించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివాసీ నాయకులు కూడా నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో జగ్గారం గ్రామానికి చెందిన నిర్వాసిత రైతులు కల్లూరి రాజేష్, కురసం చిన్నరాజు, వంక ముత్యాలరావు, కాక సీత, జెడి బంగారు, బాలకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం రమాదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్, 10(ప్రభాత వార్త )**



51వ డివిజన్ బుర్హాన్ పురం ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి రమాదేవి వీరభద్రం ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు . తొలి రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా రంగురంగుల పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేస్తూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు .

# ఏన్కూరులో వైభవంగా శ్రీ విజయదుర్గ,శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**నేటి నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ప్రత్యేక పూజలు.. విద్యుత్ దీపాలతో ముస్తాబైన ఆలయ ప్రాంగణాలు.**

ఏన్కూరు,అక్టోబర్ 10, ప్రభాత వార్త

:మండల కేంద్రమైన ఏన్కూరులో శ్రీ విజయదుర్గ మాత..శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందు కు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి(కోదండ రామాలయం) ప్రాంగణంతో పాటు డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో ఉత్సవాల నిర్వహణకు కమిటీ సభ్యులు సర్వం సి ద్ధం చేస్తున్నారు.శ్రీ కోదండ రామాలయం కమిటీ..శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఈ వేడుక లు నిర్వహించనున్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సర దక్షిణాయన పుణ్యకాలంలో ఆశ్వయుజ మాస శుక్ల పాడ్య మి సందర్భంగా అక్టోబర్ 11 వ తేదీ ఆదివారం నుంచి అక్టోబర్ 20వ తేదీ మంగళవారం వరకు పది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా రెండు మండపాల్లో అమ్మవార్లను ప్రతిష్ఠించి ప్రతిరోజూ వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.భక్తుల సౌకర్యార్థం



ఆలయ..ప్రాంగణాలను విద్యుత్ దీ పాలతో అలంకరించడంతో పాటు మండపాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.రోజుకో రూపంలో అమ్మవారి దర్శనం : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా..అక్టోబర్ 11వ తేదీ ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం.. 12వ తేదీ సోమవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారం..13వ తేదీ మంగళవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం..14వ తే దీ బుధవారం ఒక మండపంలో శ్రీ మీనాక్షి దేవి..మరో మండపంలో శ్రీ మహా చండీ దేవి అలంకారాలతో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.అక్టోబర్ 15వ తేదీ గురువారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారం..16వ తే దీ శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం (మూలా నక్షత్రం),17వ తేదీశనివారం శ్రీ మహాలక్ష్మి దేవి..ధనలక్ష్మి అలం కారాలతో పూజలు నిర్వహించనున్నారు.అదే రోజు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరగనుంది.అక్టోబర్ 1 8వ తేదీ ఆదివారం శ్రీ దుర్గాదేవి అలంకారం..19వ తేదీసోమవారం శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంతో పాటు మహా చండీ హోమం నిర్వహించనున్నారు.చివరి రోజైన అక్టోబర్ 20వ తేదీ మంగళవారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అ లంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.ప్రతిరోజూ ప్రత్యేక పూజలు : ఉత్సవాల్లో భాగంగా ప్రతి రో జూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను బ్రహ్మశ్రీ విరాట్ అయ్య.. బ్రహ్మశ్రీ బాణాల లక్ష్మణాచార్యుల ఆధ్వర్యంలో నిర్వ హించనున్నారు.నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీ కరించాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరుతున్నారు.రెండు మండపాలలో ప్రతిరోజు బతుకమ్మ ఉత్సవాలు..శర న్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా..శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో..డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న మండపంలో ప్రతిరోజు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నారు.అమ్మవారి ప్రత్యేక అలంకరణలు..పూజా కా ర్యక్రమాలతో పాటు బతుకమ్మ వేడుకలు జరగనున్న నేపథ్యంలో భక్తులు..మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్స వాలను విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరుతున్నారు.




## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత గుడిపూడి

కారేపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఐక్యతకు ప్రతీక అయిన బతుకమ్మ పండగని సింగరేణి మండల ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావన్నారు. కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ , బతుకమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని, అన్నారు. సింగరేణి మండలంలోని ప్రతి గ్రామం సుఖశాంతులు, అభివృద్ధి, సమృద్ధితో విరాజిల్లాలని ఆకాంక్షించారు.తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలను మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు అందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ తొమ్మిది రోజుల పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రజలందరి మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత మరింత పెంపొందాలని అన్నారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

వైరా టౌన్ అక్టోబర్ 10 (ప్రభాత వార్త)

తెలంగాణానికి తలమానికంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయనులు మరియు విద్యార్థినులు పది అడుగుల భారి బతుకమ్మను అత్యంత భక్తి శ్రద్ధలతో రకరకాల రంగుల పూలను పేర్చి, బతుకమ్మపైన గౌరీదేవిని ఉంచి పూజలు నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, లగడపాటి ప్రభాకర్ గౌరి దేవికి పూలను అలంకరించి, నైవేద్యం సమర్పించి సంబురాలను ప్రారంభించారు. అనంతరం చప్పట్లతో, కోలాటాలతో, కోలాహాలంగా బతుకమ్మను కొలిచి తెలంగాణ పల్లె పాటలు మరియు జానపద గేయాలతో బతుకమ్మను వైరా చెరువుకు సాగనంపారు. విద్యార్థినులు నిర్వహించిన కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు పూలతో తయారు చేసుకొచ్చిన బతుకమ్మలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అలా బతుకమ్మను తయారు చేయుటకు పిల్లలు వివిధ రకాల పూలను



సేకరించటం ఒపికగా పేర్చటం అనేది నిజంగా ఆ గౌరమ్మ ఇచ్చిన అతిపెద్ద దీవేనగా మాట్లాడారు. ఆడపిల్లలకు పూలకు విడదీయరాని బంధం ఉంటుంది. అందుకే ఇలాంటి పూల పండుగ అంటే ఆడపిల్లలకు కనుల పండగేఅంటూ, తెలంగాణా అంటేనే బతుకమ్మ, తెలంగాణా సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ. బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నాడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదొవ రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ముగుస్తాయన్నారు. ఎంతో ఘన కీర్తి కల్గిన బతుకమ్మ పండుగ తెలంగాణా అస్థిత్వానికి చిహ్నం. అడవి పూలే అమ్మవారిగా వెలసే అద్భుత దృశ్యం బతుకమ్మతో ఆవిష్కృతం అవుతుందని, ఆటపాటల మేళవింపు పల్లె తెలంగాణ ముచ్చటను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. అదేవిధంగా అంటువ్యాదులు, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడాలని వేడుకుంటూ ప్రకృతి గౌరిని ఆటపాటలతో పూజించే వేడుకే బతుకమ్మ అన్నారు. బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవటం, దేశవిదేశాలలోని తెలంగాణ ప్రజలు బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తూ మన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేస్తున్నారు. అటువంటి చరిత్ర సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాల వారికి అందివ్వడం మరియు పుస్తకాలలో ఉన్నటువంటి బతుకమ్మ పాఠంను అనుభవం ద్వారా విద్యలో భాగంగా పిల్లలకు ఈరోజుల్లో నేర్పించటం గోప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమం అంత చదువులో భాగమని మాట్లాడుతూ. మును ముందు ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పిల్లలకు విద్యను భోదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్స్ షాజీమాథ్యూ, భువన ప్రసాద్, ఎ.ఓ నరసింహారావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవీ పాఠశాలలో అలరించిన బతుకమ్మ వేడుక



కారేపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త

తెలంగాణ ప్రత్యేక సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగలో మొదటి రోజును ఖఎంగిలి పూల బతుకమ్మ ను ఆశ్వయుజ మాసం పాడ్యమికి ముందు వచ్చే మహాలయ అమావాస్య (పెత్తర అమావాస్య) రోజున ప్రారంభమవుతుంది. ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను శనివారం సింగరేణి మండలం లో మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది, సంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.పూల పండుగ సందర్భంగా గ్రామాల్లో పం డుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుక మ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కారేపల్లిలోని కె.వి ఇంగ్లీషు మీడియా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భక్తిభావంతో నిర్వహించారు. శోభాయాత్రగా తరలివెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈకార్య క్రమంలో విద్యాలయ కరస్పాడెంట్ వాంకుడోత్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు జనసేన కార్యక్రమం

ఏన్కూరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త

: ఏన్కూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల న మోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రంలోని భరత్ ఐరన్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు పట్టభద్రుల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను సేకరించి..ఆన్‌లైన్ ద్వారా ఓటరు న మోదుకు దరఖాస్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎ న్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని పిలుపునిచ్చారు. ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకో ని..ప్రజాస్వామ్య బలోపేతానికి తన వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పట్టభద్రులు ఓటరు నమోదు కు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి..నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మండల కోఆర్డినేటర్ కొవ్వూరి మహేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాశం భరత్ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు పాల్గొన్నారు.

# రైతుల చిరకాల వాంఛ వ్యవసాయ మార్కెట్ మంజూరు

## చొరవ చూపిన ఎమ్మెల్యే

కారేపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాలుగా మండల రైతులు ఎదురుచూస్తున్న చిరకాల వాంఛ వ్యవసాయ మార్కెట్ మంజూరు కావడంతో ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఈ ప్రాంత రైతులు ఖమ్మం ఇల్లందు మానుకోట ప్రాంతాలకు వెళ్లి తాము పండించిన ధాన్యాలను విక్రయించుకోటానికి వెళ్తూ ఉండడంతో ఎన్నో రకాల ఇబ్బందులు పడుతుండేవారు. ధాన్యం రవాణా సౌకర్యాలకు రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి దళారి వ్యాపారులు అడ్డగోలుగా కొనుగోలు చేయడంతో ఆర్థికంగా నష్టపోయేవారు.ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీలో భాగస్వామ్యమైన సింగరేణి మండలానికి ప్రత్యేక మార్కెట్ కమిటీ(ఏఎంసీ) ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో పట్టుబట్టి సింగరేణి మండలానికిప్రత్యేక మార్కెట్ కమిటీని రాబట్టగలిగారు. సింగరేణి మండలంలోని 41 గ్రామ పంచాయతీలు సింగరేణి మార్కెట్ పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ లో పేర్కొన్నారు. సింగరేణి మండలంలో మార్కెట్ ఏర్పాటుతో సింగరేణి మండలంతో పాటు కామేపల్లి మండలాలరైతులు తమపంట ఫలసాయాన్ని అమ్ముకోవటానికి చక్కని అవకాశాన్ని కల్పించినట్లైంది. వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు వివిధ రకాల సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. రైతులు పంటల నిల్వకు సైతం ఇబ్బందులు తీరనున్నాయి. సింగరేణిలో ప్రత్యేక వ్యసాయ మార్కెట్ కు కృషి చేసినవైరా ఎమ్మెల్యేకు రైతులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ విజయం...

**. 5 వేల ఓట్ల మెజారిటీతో ఎంప్లాయీస్ యూనియన్ గెలుపు...**

**.. కార్మికులకు అభినందనలు తెలిపిన సముద్రాల సుధాకర్.**

.... సత్తుపల్లి అక్టోబర్ 10 ప్రభాతవా ర్త



తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్ విజయం సాధించడంపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. అక్టోబరు 9న జరిగిన ఎన్నికల్లో సుమారు 5 వేల ఓట్ల మెజారిటీతో యూనియన్ విజయం సాధించడం కార్మికుల విశ్వాసానికినిదర్శనమన్నారు. సత్తుపల్లి లోనూ ఎంప్లాయీస్ యూనియన్ గెలుపొందడం అభినందనీయమనిగత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలు నిలిచిపోయిన సమయంలో యూనియన్ల పునరుద్ధరణ కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేసిందని సుధాకర్ తెలిపారు. ఇతర కార్మిక సంఘాలతో కలిసి జేఏసీగా ఏర్పడి ఉద్యమాలు నిర్వహించిందన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కార్మికుల పక్షాన పోరాడినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో వివిధ సంఘాలు పోటీ చేసినప్పటికీ, ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్‌కు కార్మికులు మద్దతు పలికారన్నారు. ఈ విజయం కార్మిక హక్కుల సాధన కోసం సాగించిన పోరాటానికి లభించిన గుర్తింపుగాభావిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎర్రజెండాపై విశ్వాసంతో విజయం అందించిన ఆర్టీసీ కార్మికులకు విప్లవ జేజేలు తెలిపారు. విజయం సాధించిన యూనియన్ నాయకులకు, కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటీయూసీ) తరఫున అభినందనలు తెలియజేశారు. సత్తుపల్లి ఆర్టీసీ కార్మికులు భవిష్యత్తులో చేపట్టే ఉద్యమాలకు ఎఐటీయూసీ సింగరేణి సత్తుపల్లి బ్రాంచ్ కమిటీ సంపూర్ణ సంఘీభావం, సహకారం అందిస్తుందని సముద్రాల సుధాకర్ తెలిపారు.

# నేటి నుండి మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ తరగతులు...

.. సత్తుపల్లి అక్టోబర్10 ప్రభాతవా ర్త



సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ తరగతులు అక్టోబర్ 11,12,13తేదీలలో సత్తుపల్లి(బత్తుల వెంకటేశ్వరరావు నగర్ ) మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని పార్టీరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఆదివారంసమావేశంలో తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఈశిక్షణ తరగతుల లో ఈ దిగువ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. 11 తేదీన ఆదివారం "తత్వశాస్త్రం" అంశాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సాయంత్రం "వర్గం కులం" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ, 12వ తేదీన సోమవారం "జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు" అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే సూర్యం, సాయంత్రం "సరుకు శ్రమ ఆదనపు విలువ" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ, 13వ తేదీ మంగళవారం "పార్టీ కార్యక్రమం" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హన్మేష్, సాయంత్రం "పార్టీ నిర్మాణం పని విధానం" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమ బోధిస్తారనీ వారు తెలిపారు. నేడున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్క ృతిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టు విప్లవో ద్యమంలో పనిచేస్తున్న కార్యకర్తలకు సిద్ధాంత, రాజకీయ అధ్యయనం, ఆచరణ అత్యంత అవసరమని, అందుకోసం కార్యకర్తలకు రాజకీయ శిక్షణ ఇస్తున్నామని వారు తెలిపారు. జిల్లాలో ఉన్న డివిజన్ కమిటీ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము, ఖమ్మం జిల్లా నాయకులు గోకిననేపల్లి లలిత, గంట శ్రీనివాసరావు, బీరెల్లి లాజర్, అమర్లపూడి శరత్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలి

పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవా ర్త




ఢిల్లీలో సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ పెనుబల్లి మండలంలోని వి.యం. బంజర అంబేద్కర్ సెంటర్‌లో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, చలమాల విఠల్రావు లు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సి న ప్రభుత్వాలు, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అక్రమ అరెస్టులకు పాల్పడటం సరైన విధానం కాదని అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై నిరసన తెలియజేయడం ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న హక్కు అని పేర్కొన్నారు. అక్రమ అరెస్టుల పేరుతో ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అక్రమ అరెస్టులను ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ ధర్నా, నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు, రైతు సంఘం మండల కార్యదర్శి చిట్టి మోదుల కృష్ణయ్య, కండ సత్యం, గుడిమెట్ల బాబు, హమాలి వర్కర్స్ అధ్యక్షులు మిద్దె స్వామి, ఏ నాగయ్య, వెంకటేశ్వరరావు, సేవియా, రాములు, చెన్నారావు, కలకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మలు

కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవా ర్త



కల్లూరు మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం లు బతుకమ్మలాటాలాడి కల్లూరు లోని సాగర కాలవలో వదిలారు. కల్లూరు లోని ప్రతిభ, సెయింట్ మైఖేల్ లేమార్, లిటిల్ ఫ్లవర్, బాలాజీ ,విజ్ఞాన్, తెలంగాణ గ్రామర్ స్కూల్ ,చిన్న కోరు కొండిలోని వివేకానంద, ప్రైవేట్ పాఠశాలల్లో పలు రకాల పూలతో పేర్చి ఆటపాటలతో బ్యాండ్ మేళాలతో ఊరేగింపు లతోబతుకమ్మ లుఆడారు కల్లూరు లోని జాతీయ రహదారిపై మరియు పాఠశాల ఆవరణలో బతుకమ్మలతో పాటల పాడుతూ ప్రదర్శన నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థు లతోపాటు సెయింట్ మైకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బాస్, విజ్ఞాన్ విద్యానికేతన్ ఇస్మాయిల్, బాలాజీ స్కూల్ బాలాజీ, వివేకానంద స్కూల్ రాజు, ప్రతిభ మేకల శ్రీను ,తదితరులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు మొదటి రోజు బతుకమ్మను ఆటపాటలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సాగర్ కాలువలో వదిలారు.




# రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సబ్ కలెక్టర్



పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవా ర్త

పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో సబ్ కలెక్టర్ రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే ప్రక్రియలో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. రీసర్వే పనులను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహిస్తూ, రైతుల సందేహాలను పరిష్కరించి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# రెండు సంవత్సరాల సమస్యలు పరిష్కరించిన చైర్మన్, కమిషనర్

కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవా ర్త







కల్లూరు లోని మహిళా సమాఖ్య మరియు ఉపాధి ఎ ే శ వీ ం కార్యాలయాల కు ె ం ం డ ే ం సంవత్సరాలుగా వ ం ం చి నీ టి న వ ం న్ య న ం మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి లకు ఉషోదయ మండల సమాఖ్య అధికారిని అశోకరాణి లతోపాటు సీసీలు మరియు ఉపాధి హామీ మండల కార్యాలయం ఏపీవో హేమమాలిని టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది లో గత రెండు సంవత్సరాలుగా కార్యాలయాలలో నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న సమయంలో వారికి చెప్పగానే సమస్యను పరిష్కరించినందులకు కమిషనర్ మున్సిపాలిటీ చైర్మన్ మరియు పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# విలేఖరి ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవా ర్త

ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఖమ్మంలోని పి.వి.ఎన్.కె ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సీనియర్ విలేఖరి కొప్పవరపు బలరాం ను శనివారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. హాస్పిటల్‌కు చేరుకున్న ఎమ్మెల్యే, బలరాం ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బలరాంను పరామర్శించి, ఆయనకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుంటూ ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సీనియర్ నాయకులు గోవింద శ్రీను, బుక్క కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**నేలకొండపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

అమరజీవి కర్నాటి కృష్ణయ్య ఆశయాల సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు సీపీఐ మండల కౌన్సిల్, ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యవర్గ సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిర్మాణం పై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పార్టీ నిర్మాణం, ప్రజాసంఘాల బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం



ఉద్యమించాలని అన్నారు. ప్రజా సంఘాలను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని చెప్పారు. ఖమ్మం ద్విసభ్య స్థానం తొలి శాసనసభ్యుడు అమరజీవి కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభను ఈ నెల 17న ఘనంగా జరపనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం, తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ విజయం సాధించడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకు న్నారు. ఖమ్మం–కోదాడ రహదారిపై బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సీపీఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కనకబండి సీతారాములు, కర్నాటి నళినీరాణి, పాలపాటి అశోక్, రాయల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు

## తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళ లఆటపాటలు

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త**

న తిరుమలాయపాలెం మండ లపరిధిలోని పైనంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దారావత్ సరోజినీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఆ గ్రామ పాలక వర్గం, సెక్రటరీ, గ్రామ పెద్దల సహకారంతో తొలిరోజు ఎంగిలి పూల బతుక మ్మఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగా ణఆడపడుచు లఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమై నజీవ నసంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుక మ్మపండుగను పురస్కరించుకుని గ్రామంలో పండు గసందడి నెలకొంది. బతుక మ్మవేడుకల్లో భాగంగా మొదటిరోజై నఎంగిలిపూ లబతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివి



ధరకా లరంగురంగు లపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, తెలంగా ణపల్లె సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంప్రదా యవస్త్రధారణలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రా మసమీపంలోని చెరువుగట్టు వ ద్ద బతుకమ్మ లచుట్టూ చేరి, సంప్రదా యబతుక మ్మ పాటలు పాడుతూ కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు.తీరొ క్కపూలతో పేర్చి నబతుకమ్మలు, మహిళ లగొంతు లనుంచి వినిపించి నజానప దగీతాలు, గౌరమ్మను కీర్తిస్తూ సాగి నపాటలు పల్లె వాతావరణానికి ప్రత్యే కశోభను తీసుకొచ్చాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, మా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండేటట్లు కాంక్షిస్తూ తెలంగా ణఆడపడుచు లసంప్రదాయానికి ఈ వేడుకలు అద్దం పట్టాయి.తెలంగా ణఅస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బతుక మ్మపండుగను తరతరాలుగా కొనసాగిస్తు న్నమహిళలు, త మసంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామంలో బతుక మ్మసంబరాలు పండు గవాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ సరోజిని శంకర్ నాయక్, ఉపసర్పంచ్ దుస్సా ఉమ, పాలకవర్గ సభ్యులు సెక్రటరీ జయసింహా రెడ్డి, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తీగల రంగమ్మ, మేఘనాధరావు, మాజీ ఎంపీటీసీ ధరావత్ శంకర్, పట్ల అంజి గ్రామ ఆడపడుచులు గుర్రాల శైలజ మోరపాక నీలమ్మ, పూలమ్మ రేణుక , పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త**

. దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా ఢిల్లీ తరహా ఉద్యమానికి సిద్ధం కావాలని తిమ్మిడి హనుమంతరావు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనను కట్టడి చేసేందుకు ఢిల్లీని నిర్బంధించి రైళ్లు రద్దు చేసి, మెట్రో స్టేషన్ మూసి వేయడం నిరంకుశ చర్యఅని, అప్రజాస్వామికం. ప్రజాస్వామికంగా ప్రజలు , యువత నిరసన తెలిపే హక్కును కాల రాయడం. ఇది బిజెపి,మోడీ, అమిత్ షాల ప్రభుత్వ నేరాలను, ఘోరాలను ఖండించాలని, అక్రమంగా ఎన్నికయ్యే తీరును కప్పి పెట్టుకోడానికి చేస్తున్న నిర్బంధం ఇప్పటికే 10



వేల మందిని అరెస్ట్ చేశారని మోడీ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను చూసి భయపడుతుందని . ఇది పిరికి చర్య.మోడీ ప్రభుత్వం ఈ చర్యల వలన ఆ ఉద్యమం ఒక మెట్టు విజయం సాధించిందని .ప్రజా నిర్బంధం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని మోడీ ప్రభుత్వానికి తెలియ చేస్తున్నామని . ఎన్ని నిర్బంధాలు వచ్చినా ప్రజలంతా పోరాట స్ఫూర్తిని ప్రదర్శించాలని మోడీ ప్రభుత్వం అనుసరిస్తు న్ననిర్బంధ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువకులు , ప్రజాస్వామిక వాదులు నిరసనలు ఎక్కడికక్కడ తెలపాలని దేశవ్యాప్తంగా ఢిల్లీ తరహా ఉద్యమాలకు సిద్ధం కావాలని. రాబోవు రోజుల్లో బిజెపిని గద్దె దించాలని, దేశంలో కొన్ని లక్షల ఓట్లు తొలగించిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ను విధులనుండి తొలగించాలని తిమ్మిడి హనుమంతరావు యువతకు పిలుపునిచ్చారు.

# దేవి శరన్నవరాత్రులకు ముస్తాబైన మందిరాలు

**కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

ఈనెల 11 నుండి 20వ,తేది వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు కామేపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో మందిరాలు శనివారం ముస్తాబయ్యా యి.కామేపల్లి లో శ్రీ గురు హరిహర క్షేత్రంలో ఖమ్మం పట్టణానికి చెందిన ఉడతనేని వాణి రామారావు కుమారుడైన ఎన్నారై ప్రసన్న కుమార్ శ్రావణి లు సుమారు మూడు లక్షల రూపాయలు విలువైన పంచలోహ దుర్గామాత విగ్రహాన్ని వితరణగా అందజేశారు. అదే విధంగా ఎంపీ సెంటర్ లో దుర్గామాత ను ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా మందిరాన్ని అలంకరించారు.అదే విధంగా రామకృష్ణాపురం తదితర గ్రామాలలో దేవి విగ్రహాలను ఏర్పాటు



చేసి తొమ్మిది రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.




# ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని కలిసిన సర్పంచ్ బోయిన వేణు

**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



ఖమ్మంలోని శ్రీ.శ్రీ గార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో నల్లగొండఖమ్మం వరంగల్ పట్టభద్రుల శాసన మండలి స్థానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని రాయిగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయిన వేణు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయాని ఏశక్తి అడ్డుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి యువత, నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీని బలపరుస్తున్నారని పేర్కొన్నారు. భారీ మెజారిటీతో సర్వోత్తమ రెడ్డి విజయం ఖాయమని అన్నారు. తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జేర్రిపోతల అంజని, కాంగ్రెస్ నాయకులు ఇరగదీండ్ల నాగరాజు, కడియాల నరేష్, చెరుకుపల్లి రాజేష్ ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర

**నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



ఇ ట ీ వ ల రా జే శ్వ ర వ ు ర ం ( గ ా వ ు ం ల ో అనారోగ్యంతో మృతి చెందిన దండా శ్రీనివాసరావు మృతిని వ ు ర స్క రి ం చ ు కు ని శనివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య రాజేశ్వరపురం గ్రామంలోని దండా శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు దండా శ్రీనివాస రావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్.కె హుస్సేన్, లింగం ఎలమంద, జటంగి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ బోనగిరి కిరణ్, చెన్నారం మాజీ సర్పంచ్ చాగంటి మధు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ పై ఉక్కుపాదం మోపడం నియంతృత్వ

**కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**




ఓటర్ జాబితాల నుండి ఖిసర్ఖి ప్రక్రియ పేరుతో దేశంలో 13 కోట్ల మంది యువత ఓట్లను తొలగించడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామేపల్లి కారేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్ విమర్శించారు. కామేపల్లి మండలం నుండి ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే యువత, ఉద్యమకారులు, ప్రతిపక్షాలు, మైనారిటీలు, దళితుల ఓట్లను కుట్రపూరితంగా తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న వారిపై లాఠీచార్జీలు, అరెస్టులు చేస్తూ, వేలాది మంది పోలీసులతో భయభ్రాంతులకు గురిచేయడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఉద్యమాలను అణచివేయడం సరికాదని ఆయన హెచ్చరించారు.

# సైబర్ క్రైమ్ కేసుల్లో..
# కీలక డొంక కదిలిందా..?

## సైబర్ క్రైమ్ కేసుల్లో కొత్తకోణం శీర్షిక కథనం...

**"వార్త " కథనంతో కేసులో కీలక మలుపు**
**వెయ్యి కోట్ల సైబర్ నేరం కేసులో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో,సిట్ మెరుపు దాడులు!**
**కీలక నిందితుల ఇళ్లలో సోదాలు.**
**బెంజ్ కార్ తో సహా 17 వస్తువుల స్వాధీనం.**
**రూ.375 కోట్ల లావాదేవీలపై ప్రత్యేక దృష్టి.**
**సైబర్ క్రైమ్ సొమ్ముతో బొప్పన నాగప్రసాద్ విలాస జీవితం.?**



పబ్‌లో ఎంజాయ్ చేస్తూ..

శ్యామ్ నల్లి. ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన,సుమారు రూ.1000 కోట్ల సైబర్ నేరం కేసులో భాగంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్ ) శుక్రవారం సత్తుపల్లి లోని కీలక నిందితుల నివాసాలపై ఆకస్మిక సోదాలు నిర్వహించారు.

గత నెల సెప్టెంబర్ 8న సైబర్ క్రైమ్ కేసుల్లో కొత్తకోణం శీర్షిక వార్తాపత్రిక కథనం ప్రచురించింది. అసలు సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులే నిందితులా..? అంతిమంగా సైబర్ క్రైమ్ కేసుల్లో లబ్ధి పొందింది ఎవరు..? కొన్ని అకౌంట్లో ఉన్న భారీ లావాదేవీలు ఇప్పటివరకు వెల్లడించలేదని, స్థానిక పోలీసులు కొందరు వ్యక్తుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టింది. వార్త కథనంపై విచారణ చేపట్టిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు శుక్రవారం సత్తుపల్లిలోని సైబర్ క్రైమ్ కేసుల్లో కీలక నిందితుల సోదరులు నిర్వహించారు.

సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి కేవీఎం ప్రసాద్ నేతృత్వంలోని సిట్ బృందం బొప్పన నాగ ప్రసాద్ అనే వ్యక్తి పై ప్రత్యేక దృష్టి సారించగా, ఆయన తండ్రి బొప్పన ఖాదర్‌బాబుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపైనా లోతుగా విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

సుమారు రూ.375 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, వాటి మూలాలు, నిధుల ప్రవాహం, సంబంధిత పత్రాలపై అధికారులు దృష్టి సారించారు.అయితే, ఈ లావాదేవీలకు సంబంధించి చట్టవిరుద్ధమైన అంశాలు ఉన్నాయా లేదా అన్నది దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉంది.

### సిట్ ఆకస్మిక సోదాలు. అందుబాటులో లేని తండ్రీకొడుకులు!

సోదాల సమయంలో బొప్పన నాగప్రసాద్, బొప్పన ఖాదర్‌బాబు నివాసాల్లో అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశమైంది. దాడుల సమాచారం ముందుగానే లీకైందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నప్పటికీ, దీనిపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.

అదే రోజు వేంసూరు మండలంలో మరో నిందితుడి నివాసంలో ఖమ్మం సైబర్ క్రైమ్ డిఎస్పి ఫణీంద్ర నేతృత్వంలో మరో సోదా నిర్వహించినట్లు సమాచారం.

### సైబర్ క్రైమ్ సొమ్ముతో బొప్పన నాగప్రసాద్ విలాస జీవితం!

### ఒక్క బర్త్‌డే వేడుకకే రూ.1 కోటి ఖర్చు? ఏడాదికి



ఖరీదైన కార్లతో బొప్పన నాగ ప్రసాద్

### పబ్బుల కోసం రూ.3.5 కోట్లకు పైగా వ్యయం? రూ.400 కోట్లకు పైగా లావాదేవీలపై చర్చ.. పోలీసుల ప్రెస్‌మీట్లలో ఆయన పేరు ఎందుకు ప్రస్తావించలేదు?

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించినట్లు చెబుతున్న భారీ సైబర్ క్రైమ్ వ్యవహారంలో బొప్పన నాగప్రసాద్ పేరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో కీలక వ్యక్తిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నాగప్రసాద్ జీవనశైలి, విలాసవంతమైన ఖర్చులు, విదేశీ పర్యటనలు, లగ్జరీ కార్ల కొనుగోళ్లు, పబ్బుల్లో చేసినట్లు చెబుతున్న భారీ వ్యయాలపై పలు ప్రస్తుతం ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### బర్త్‌డే వేడుకకే రూ.1 కోటి ఖర్చు చేశారా?

బొప్పన నాగప్రసాద్ తన పుట్టినరోజు వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సుమారు రూ.1 కోటి ఖర్చు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. సాధారణ వేడుకలకు భిన్నంగా భారీ స్థాయిలో ఖర్చులు చేసినట్లు వస్తున్న ఆరోపణలు ఈ వ్యవహారంపై ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈ మొత్తానికి సంబంధించిన ఖర్చుల వివరాలు, చెల్లింపుల ఆధారాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

### విదేశీ పర్యటనలు.. పబ్బుల్లో కోట్లాది రూపాయల ఖర్చు,

విదేశాలకు తరచూ విహారయాత్రలకు వెళ్లడం, విలాసవంతమైన పబ్బుల్లో సమయం గడపడం నాగప్రసాద్ జీవనశైలిలో భాగమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పబ్బుల కోసం ఒక్క ఏడాదిలోనే




గత సెప్టెంబర్ నెల 8వ తారీఖున వార్త పత్రిక ప్రచురించిన కథనం..

రూ.3.5 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఈ ఖర్చులకు సంబంధించిన ఆర్థిక మూలాలు ఏమిటి? ఆదాయానికి, వ్యయాలకు మధ్య ఏమైనా వ్యత్యాసం ఉందా? అనే అంశాలపై దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది.

### సైబర్ క్రైమ్ సొమ్ముతో లగ్జరీ కార్ల కొనుగోళ్లా?

విలాసవంతమైన జీవనశైలికి తోడు ఖరీదైన కార్ల కొనుగోళ్ల అంశం కూడా చర్చకు వస్తోంది. ఈ కార్ల కొనుగోళ్లకు ఉపయోగించిన నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? అవి చట్టబద్ధమైన ఆదాయమా? లేక సైబర్ నేరాల ద్వారా సమకూరినట్లు అనుమానిస్తున్న సొమ్ముతో కొనుగోలు చేశారా? అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొనుగోళ్లకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, వాహనాల రిజిస్ట్రేషన్ వివరాలు, నిధుల మూలాలను పరిశీలిస్తే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### రూ.400 కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయా?

నాగప్రసాద్‌కు చెందినట్లు చెబుతున్న ఖాతాల్లో రూ.400 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లావాదేవీలన్నీ ఆయన వ్యక్తిగత ఆదాయానికి సంబంధించినవేనా? ఇతర వ్యక్తులు లేదా సంస్థల నుంచి నిధులు వచ్చాయా? సైబర్ నేరాల ద్వారా సమకూరినట్లు అనుమానిస్తున్న డబ్బుతో ఏమైనా సంబంధం ఉందా? అనే ప్రశ్నలకు సమాధానాలు కీలకంగా మారాయి.

అయితే బ్యాంకు ఖాతాల్లో జరిగిన మొత్తం లావాదేవీల విలువనే నేరపూరిత ఆదాయంగా పరిగణించలేం. నగదు ప్రవాహం, లావాదేవీల స్వభావం, సంబంధిత వ్యక్తుల పాత్ర, నిధుల అసలు మూలాలను దర్యాప్తు అధికారులు నిర్ధారించాల్సి ఉంటుంది.

### ప్రెస్‌మీట్లలో నాగప్రసాద్ పేరు ఎందుకు ప్రస్తావించలేదు?

ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన ప్రశ్న ఇదే. సైబర్ క్రైమ్ కేసుకు సంబంధించి గతంలో నిర్వహించిన వివిధ పోలీసు ప్రెస్‌మీట్లలో బొప్పన నాగప్రసాద్ పేరు ఎందుకు ప్రస్తావించలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేసు దర్యాప్తు ప్రారంభ దశలోనే ఆయన పాత్రపై సమాచారం ఉందా? ఉంటే ఆ వివరాలను అప్పట్లో ఎందుకు వెల్లడించలేదు? దర్యాప్తు బృందాలకు అందిన సమాచారం తర్వాత మారిందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే దర్యాప్తు కొనసాగుతున్న కేసుల్లో అన్ని వివరాలను ఒకేసారి బహిర్గతం చేయకపోవడానికి చట్టపరమైన లేదా దర్యాప్తు సంబంధిత కారణాలు ఉండవచ్చని,నాగప్రసాద్ పేరు ప్రస్తావించకపోవడానికి అసలు కారణం ఏమిటో సంబంధిత అధికారులు వివరణ ఇస్తే ఈ అనుమానాలకు సమాధానం లభించే అవకాశం ఉంది.

### సిట్ దర్యాప్తులో తేలాల్సిన కీలక అంశాలు

ఈ వ్యవహారంలో బొప్పన నాగప్రసాద్ పాత్ర, ఆయనకు సంబంధించిన బ్యాంకు ఖాతాల లావాదేవీలు, ఆస్తులు, ఖరీదైన కార్ల కొనుగోళ్లు, విదేశీ పర్యటనలు, విలాసవంతమైన ఖర్చులపై సమగ్ర విచారణ జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నిధుల మూలాలు, అనుమానాస్పద లావాదేవీల వెనుక ఉన్న వ్యక్తులు, సైబర్ నేరాల ద్వారా వచ్చినట్లు ఆరోపిస్తున్న సొమ్ముతో ఉన్న సంబంధాన్ని ఆధారాలతో నిర్ధారించడం కీలకం.

విలాసవంతమైన జీవనశైలి వెనుక ఉన్న ఆర్థిక మూలాలు ఏమిటి? రూ.400 కోట్లకు పైగా లావాదేవీలపై దర్యాప్తులో ఏం తేలనుంది? గత ప్రెస్‌మీట్లలో నాగప్రసాద్ పేరు ప్రస్తావించకపోవడానికి కారణాలేమిటి? ఈ ప్రశ్నలకు దర్యాప్తు సంస్థల అధికారిక ప్రకటనలు, ధ్రువీకరించిన ఆర్థిక ఆధారాలు సమాధానం చెప్పాల్సి ఉంది.

---

# పెద్దనాన్న బాటలో సర్వోత్తమ్‌రెడ్డి..!

## మద్దులపల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు
## వెంకట్‌రెడ్డి పాటించిన ఆనవాయితీని కొనసాగించిన రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

పెద్దలు చూపిన బాటలో పయనించడం.. వారు అనుసరించిన సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగడం కుటుంబ వారసత్వానికి నిదర్శనం. రాజకీయాల్లోనూ పెద్దలు పాటించిన ఆనవాయితీలను కొనసా గిస్తూ వారి అడుగుజాడల్లో నడవడం ప్రత్యేకతను సంతరించుకుంటుంది. ఇదే కోవలో రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి తన పెద్దనాన్న వెంకట్‌రెడ్డి అనుసరించిన సంప్రదాయాన్ని కొనసాగించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ పట్టభద్రుల నియోజకవర్గ సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో శనివారం మద్దులపల్లి గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఎన్నికల వేళ ఆలయ దర్శనం ఆనవాయితీ..

వెంకట్‌రెడ్డి ప్రతి ఎన్నికల సమయంలో మద్దులపల్లిలోని ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా పాటించేవారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందిన అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమాలను ప్రారంభించేవారు. ఏ ఎన్నిక వచ్చినా ముందుగా స్వామి వారిని దర్శించుకుని ముందుకు సాగడం ఆయన అనుసరించిన సంప్రదాయంగా ఉండేది. మద్దులపల్లి ఆంజనేయస్వామి ఆలయంతో ఆయనకు ఉన్న అనుబంధం ఈ ఆనవాయితీ ద్వారా స్పష్టమయ్యేది.

### పెద్దనాన్న సంప్రదాయానికి కొనసాగింపు..

తాజాగా రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి సైతం అదే బాటలో పయనించడం ప్రాధాన్యం సంతరించుకుంది. పట్టభద్రుల నియోజకవర్గ సమావేశానికి వెళ్తున్న సమయంలో మద్దులపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన తొలుత శివాలయాన్ని, అనంతరం ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. పెద్దనాన్న వెంకట్‌రెడ్డి పాటించిన సంప్రదాయాన్ని గుర్తుచేస్తూ అదే పద్ధతిలో ఆలయాలను దర్శించుకోవడం కుటుంబ వారసత్వంపై ఆయనకున్న గౌరవాన్ని చాటిచెప్పింది.

### ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా..

రాజకీయ కార్యక్రమాలు, సమావేశాలు, ఇతర కార్యకలాపాలతో నిత్యం బిజీగా ఉండే నాయకులు సైతం తమ ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రాధాన్యమివ్వడం విశేషం. ఈ నేపథ్యంలో సర్వోత్తమ్‌రెడ్డి మద్దులపల్లి ఆలయాలను సందర్శించడం చర్చనీయాం శమైంది. పెద్దలు అనుసరించిన పద్ధతులను కొనసాగిస్తూ, వారి జ్ఞాపకాలను పదిలపరుచుకోవడం కుటుంబ సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలుస్తోంది. మొత్తంగా, పెద్దనాన్న వెంకట్‌రెడ్డి పాటించిన ఆనవాయితీని సర్వోత్తమ్‌రెడ్డి కొనసాగించడం మద్దులపల్లి గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి కృష్ణారెడ్డి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, నంద్యాల రవీందర్, మానుకొండ రాధకిషోర్, బెల్లం శ్రీనివాస్, భూక్య భాస్కర్, మద్దినేని నరసింహారావు, స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు.

**ఏన్కూరు, అక్టోబర్ 10, ప్రభాత వార్త**

:తెలంగాణ సంస్కృతి.. సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులంతా సంబరముగా జరుపుకునే వేడుక. బంధాలను..అనుబంధాలను గుర్తు చేస్తూ..ప్రకృతిని ఆరాధిస్తూ..తెలంగాణ సంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన ఏనుకూరులోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో





విద్యార్థినిలు..ఉపాధ్యాయులు వివిధ రకాల పువ్వులతో తంగేడు..గునుగు..బంతి..చామంతి వంటివి పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి..సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి..బతుకమ్మ చుట్టూ వలయ ఆకారంలో చప్పట్లు..తాళాలతో జానపద గేయాలతో నృత్యాలు చేస్తూ ఆడిపాడారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారుబతుకమ్మ ఉయ్యాలో..పాటలతో పాఠశాల ప్రాంగణం అంతా హోరెత్తింది.పాఠశాలలో పండుగ సంబరాలు అంబరానంటేలా నిర్వహించారు.ఉపాధ్యాయులు పట్టు చీరలు..సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పోతినేని భూమేశ్వరరావు మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని ఆయన తెలిపారు. ప్రకృతిని ఆరాధించడం..ఐకమత్యంతో పండుగలను నిర్వహించుకోవడం..దీని ప్రధాన సందేశం అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మన సంస్కృతి..సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఆయన సూచించారు.ఆడపడుచులు..చెరువులు..ప్రకృతి మాత విశిష్టతను చాటి చెబుతూ..తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి బింబిస్తూ నిర్వహిస్తున్న బతకమ్మ సంబరాలు ప్రపంచ వ్యాప్తంగా మన తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నాయని ఆయన తెలిపారు.పాఠశాలలో ప్రకృతి వైభవాన్ని చాటి చెప్పేందుకు..ప్రకృతిని రక్షిస్తేనే మన మనుగడ నిరంతరాయంగా వర్ధిల్లుతుంది వర్ధిల్లుతుందనే సందేశాన్ని సాటి చెప్పేందుకు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు వేడుకగా నిర్వహిస్తున్నామని అని తెలిపారు.ప్రతి ఒక్కరికి బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు..దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకట సాయి..ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఏన్కూరులో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు.

**వైభవంగా బతుకమ్మ పండుగ ప్రారంభం.**

**భక్తిశ్రద్ధలతో ఆడి పాడిన ఆడబిడ్డలు.**

**తీరొక్క బతుకమ్మలు..ఒక చోటకు..హోరెత్తిన ఉయ్యాల పాటలు.**

**ఏన్కూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

పూలనే దేవుడిగా పూజించే తెలంగాణ సంస్కృతి..ఆడపడుచుల నవ్వులతో వెలిగే పండుగ బతుకమ్మ.మండలం లో బతుకమ్మ సంబురం అంబరానంటింది.రంగురంగుల పూలు..కోటొక్క పాటలతో కోలాహలం నెలకొంది.ఒక్కేసి పువ్వు వేసి చందమామ..ఒక్క జాములాయే చందమామ..అంటూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.పిండ అమావాస్యనాడు నెలవంక నేలకు దిగి ఆడబిడ్డల నెత్తిన పొడిచినట్లు వెలుగు పూల సంబురం వెల్లివిరిసింది.ఎంగిలిపూల బతుకమ్మతో..తొమ్మిది రోజుల పూల జాతరకు ఆడబిడ్డలు ఘనంగా స్వాగతం పలికారు.పొద్దుగాల నుంచే తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి..ఏమేమి పువ్వు ఉప్పునే గౌరమ్మ..ఏమేమి కాయప్పునే గౌరమ్మ అంటూ అమ్మను ఆరాధించారు. మండలంలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అంటూ మహిళలు..యువతులు పదం కలుపుతూ..పాదం కలుపుతూ..సంబరాలు చేశారు.ఈ సందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి..బతుకమ్మ పండుగ సందర్భంగా..అన్ని గ్రామాలలో ఉదయాన్నే మహిళలు తంగేడు..గునుగు..బంతి, పట్నం బంతి..పట్టుకుచ్చు..తామర పువ్వు..గుమ్మడి



పువ్వులతో తీరొక్క పూలు తీసుకొచ్చి బతుకమ్మను పేర్చి..గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.రాత్రి వేళల్లో గ్రామాలలో ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఉంచి..బతుకమ్మ..బతుకమ్మ మా తల్లి బతుకమ్మ..చిత్తూ చిత్తూల బొమ్మ..శివుని ముద్దుల గుమ్మా..బంగారు బొమ్మ దొరికె నమ్మా..ఈ వాడలోనా.. బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో..రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ..మహిళలు యువతులు పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.చిన్నారుల సైతం వారితో పాదం కలిపారు.దీంతో వీధులన్నీ మారుమ్రోగినాయి.అనంతరం గ్రామాల సమీపంలోని నీటిలో నిమజ్జనం చేశారు.అదే విధంగా మండల కేంద్రమైన ఏన్కూరులో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీ విజయ దుర్గా మాత..శ్రీదేవి శరన్న వరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంతో పాటు డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో మహిళలు బతుకమ్మ ఆటలను ప్రారంభించారు.తెలంగాణ సంస్కృతి..సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు.పూల పరిమళాలు..మహిళల పాటలతో ఆయా ప్రాంగణాలు పండుగ శోభను సంతరించుకున్నాయి.ప్రతి ఏటా తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగలో ఎంగిలిపూల బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది.ప్రకృతిని ఆరాధిస్తూ..పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ మహిళల్లో ఐక్యతను..ఆత్మీయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతుంది.బతుకమ్మ వేడుకల ప్రారంభంతో ఏన్కూరులో పండుగ వాతావరణం ముసెలకొంది.ప్రతిరోజు జరిగే బతుకమ్మ ఆటల్లో మహిళలు..స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయనున్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### -ఏడుగురుపై కేసు నమోదు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



వరంగల్ డివిజన్ డిప్యూటీ కమీషనర్ దత్తురాజ్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్ చంద్ర ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కరంచంద్ పర్యవేక్షణలో దసరా పండుగ సందర్భంగా నాటు సారా నిర్మూలనకు మహబూబాబాద్ స్టేషన్,వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్,డిటిఎఫ్ మహబూబాబాద్ టీమ్,గూడూరు స్టేషన్ టీమ్ శనివారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా దోర్నకల్ మండలంలోని తెల్లబండ తండా,రామకుంట తండా,బేకుల తండా, మహబూబాబాద్ మండలంలోని బోడగుట్ట తండాలలో నిర్వహించిన దాడులలో ఐదుగురు నాటుసారాతో పట్టుబడగా వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.వారి వద్ద నుండి (16) లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో 450లీటర్ల బెల్లం పానకం గుర్తించి ధ్వంసం చేశారు.మొత్తంగా ఏడు కేసులు నమోదు చేశామని మహబూబాబాద్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.ఎవరైనా నాటు సారా తయారు చేసినా, అమ్మినా,రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడులలో ఎస్ఐలు శ్రీనివాస్,రాజేందర్,వెంకటేష్,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేటలో బతుకమ్మ ఘాట్ వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు

### -సర్పంచ్ ప్రవీణ్ నాయక్

**బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్10:**

బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామ అభివృద్ధికి నిత్యం పరితపించే యువ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బతుకమ్మ ఘాట్ వద్ద కొత్తపేట,కోటగడ్డ రూట్ నుంచి బ్రిడ్జి వరకు కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించి విద్యుత్ దీపాలను వెలిగించారు.గతంలో ఈ మార్గంలో రాత్రి వేళల్లో చీకటి ఉండటంతో రాకపోకలకు,బతుకమ్మ వేడుకలకు వెళ్లే ఆడపడుచులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.ఈ విషయాన్ని గ్రహించిన సర్పంచ్ ప్రవీణ్ నాయక్ వెంటనే స్పందించి ప్రత్యేక చొరవతో ఈ సమస్యను పరిష్కరించారు.ఆడపడుచుల ఆనందమే తన సంతోషమని భావించే సర్పంచ్ ప్రవీణ్ నాయక్ చేసిన ఈ మంచి పని పట్ల గ్రామ ప్రజలు,ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## క్వింటా బియ్యం అందజేత

**గార్ల,అక్టోబర్10,ప్రభాతవార్త:**

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలోని సుందరయ్య కాలనీకి చెందిన వంగూరి జ్ఞానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా రెడ్ స్టార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మృతురాలు కుటుంబానికి క్వింటా బియ్యాన్ని వితరణగా అందించారు. మృతురాలి కుటుంబానికి రెడ్ స్టార్ ట్రస్ట్ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవానికి ఆహ్వానం.

**ఖమ్మం టౌన్ సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త).**



ఈ నెల 12వ తేదీన ఖమ్మం నగరం లోని అల్లిపురం – కొత్తగూడెం గ్రామాల మధ్య టీ.టీ.డీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవానికి సంబంధించి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ సూచనలతో ఖమ్మం నగరం శాంతినగర్ 23 వ డివిజన్ లో ఉన్నటువంటి శ్రీ హనుమాన్ కోదండ సీతారామాలయం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం ఆహ్వాన పత్రం న కు తొలుత పూజారుల చే పూజలు నిర్వహించి ఆలయ పూజరులకు , కమిటీ వారికి ఆహ్వాన పత్రం అందజేసి తదుపరి 23 వ డివిజన్‌లో ప్రతి ఇంటింటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం ఇవ్వటం జరిగింది . ఈ ఆహ్వాన కార్యక్రమంలో 23 వ డివిజన్ అధ్యక్షులు ఎస్ డి . మహమూద్, వైస్ ప్రెసిడెంట్ షేక్. ఖాదర్ బాబా, సెక్రటరీ. సయ్యద్. మెహరాజుద్దీన్. ఖమ్మం నగర డిసిసి కార్యదర్శి సంపటం నరసింహారావు , నాయకులు దొడ్డా రామారావు , జివిబిఎల్ . నరసింహారావు , తిరుమలశెట్టి జయ ప్రకాష్ తదితరులు కలిసి వెళ్ళటం జరిగింది . శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ ఆహ్వానించడం జరిగింది .

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ పండుగ వేడుకలు

### తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పూల పండుగ.

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 10: (ప్రభాతవార్త)**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రకృతిలో లభించే రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు సామూహికంగా ఆటపాటలతో వేడుకలు నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకత. ప్రతి సంవత్సరం ఆశ్వియుజ మాసంలో తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ వేడుకలను ఎంతో భక్తి, శ్రద్ధలతో మహిళలు ఉత్సాహంగా నిర్వహిస్తారు. తెలంగాణ సాంప్రదాయం ప్రకారం తర తరాలుగా వస్తున్న బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలకు విడదీయలేని భాగంగా మారింది. 1). పూలతో బతుకమ్మ తయారీ. తంగేడు, గానుగ, బంతి, చామంతి తదితర రంగు రంగు పూలతో గోపురం ఆకారంలో బతుకమ్మను పేర్చి మహిళలు అలంకరిస్తారు. ప్రకృతిలో లభించే పూలకు ఈ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. 2). ఆడపడుచుల ఆటపాటలు. మహిళలు, యువతలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ చుట్టూ చేరి జానపద పాటలు పాడుతూ, చప్పట్లు తో నృత్యాలు చేస్తారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరడం ఈ పండుగలకు ప్రత్యేకత. 3). సద్దుల బతుకమ్మ. తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మను ఘనంగా మహిళలు జరుపుకుంటారు. పులిహోర, పెరుగు అన్నం, నువ్వుల అన్నం వంటి ప్రసాదాలను సాంప్రదాయాలు అనుసారం తయారు చేసి అందరూ కలిసి పంచుకొని తింటారు. 4) బతుకమ్మ నిమజ్జనం. బతుకమ్మ చివరి రోజు మహిళలు బతుకమ్మలను దగ్గరలోని చెరువులు, కుంటలు, బావులు వద్దకు తీసుకెళ్లి సాంప్రదాయ బద్ధంగా నిమజ్జనం చేస్తారు. ఈ వేడుక ప్రకృతిలో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తుంది.



## తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై పతకాలతో మెరవాలి: మంత్రి పొంగులేటి

### అశ్వారావుపేట మినీ స్టేడియాన్ని మణిహారంగా తీర్చిదిద్దుతాం రూ.23.50 కోట్లతో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనుల ప్రారంభం

**అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి పతకాలు సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని క్రీడాకారులకు సూచించారు. శనివారం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి అశ్వారావుపేట పట్టణంలో రూ.23.50 కోట్ల వ్యయంతో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, మినీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 20 బాలికల కబడ్డీ పోటీలను మంత్రి ప్రారంభించారు. పట్టణంలో రహదారుల అభివృద్ధి పనుల్లో భాగంగా ఖమ్మం–దేవరపల్లి రహదారిలో 119/0 కి.మీ. నుంచి 121/0 కి.మీ. వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ పనులతో పాటు సీసీ డివైడర్లు, సీసీ డ్రైన్ల నిర్మాణం, అదే విధంగా అశ్వారావుపేట–బూర్గంపాడు రహదారిలో 0/0 కి.మీ. నుంచి 1/5 కి.మీ. వరకు రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా విస్తరించి, పటిష్టపరిచే పనులను ప్రారంభించి, అనంతరం రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి పరిశీలించారు. అశ్వారావుపేట మినీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్20 బాలికల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు, మహిళలు బతుకమ్మలతో అశ్వారావుపేట ప్రధాన కూడలి నుంచి క్రీడా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన ర్యాలీతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. క్రీడా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారిణులు, మహిళలతో కలిసి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, వారితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అశ్వారావుపేట వంటి గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు . ఐదు ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన అశ్వారావుపేట మినీ స్టేడియాన్ని భవిష్యత్తులో పట్టణానికి మణిహారంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి బాలికల కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. చిన్న మున్సిపాలిటీ అయినప్పటికీ క్రీడాకారిణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, ఇతర సదుపాయాలు కల్పించిన నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సహకరించిన దాతలను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవంతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న శాసనసభ్యులు జారే ఆదినారాయణను అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారిణి క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, వాటిని నెరవేర్చేలా చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం క్రీడారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు సాధించేలా ప్రభుత్వం క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ, అవసరమైన సదుపాయాలు, ప్రోత్సాహం అందిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే ఐదారు సంవత్సరాల్లో అంతర్జాతీయ క్రీడా వేదికలపై తెలంగాణ క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా గతంలో అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం తనకు ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో ఈ పోటీలకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. క్రప్రతిభను వెలికితీసేందుకు ఆర్చరీ, షూటింగ్ వంటి విభాగాల్లో క్రీడా సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాల ద్వారా క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు, వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తూ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. క్రీడాకారిణులు పోటీల్లో తమ అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారిణులను చూసి స్థానిక గిరిజన యువత స్ఫూర్తి పొంది క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి కబడ్డీ పోటీలను ప్రారంభించి వీక్షించారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, క్రీడా నిర్వాహకులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో శరన్నవరాత్రి వైభవం

### 21న శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

**భద్రాచలం కల్చరర్ ,ప్రభాతవార్త:**



దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావంతో కొనసాగుతున్నాయి. ఈ నెల 12 నుంచి 21వ తేదీ వరకు స్వామివారి అనుబంధ దేవతలకు ప్రత్యేక అలంకారాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పిస్తున్నారు. ఈ నెల 12న ఆదిలక్ష్మి అలంకారంతో ప్రారంభమైన ఉత్సవాలు 13న సంతానలక్ష్మి, 14న గజలక్ష్మి, 15న ధనలక్ష్మి, 16న ధాన్యలక్ష్మి అలంకారాలతో కొనసాగాయి. 17న విజయలక్ష్మి, 18న విద్యాలక్ష్మి, 19న వీరలక్ష్మి, 20న మహాలక్ష్మి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 21న విజయదశమి సందర్భంగా ఉదయం 11.30 గంటలకు శ్రీరామచంద్రస్వామివారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ముగింపు పలుకుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు శ్రీ భక్త రామదాసు నిర్మించిన దశరథ మందిరంలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. స్వామివారి పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, నిత్య కైంకర్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామనామ స్మరణతో భద్రాద్రి పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటోంది.

## బయ్యారం మండలంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

### -ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

**బయ్యారం, ప్రభాతవార్త, అక్టోబర్10:**

బయ్యారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ మొదటి రోజైన “ఎంగిలిపూల బతుకమ్మ” వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మహిళలు, యువతులు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రకరకాల పూలను సేకరించి, అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వేదికల వద్దకు తీసుకెళ్లారు. గౌరమ్మను మనసారా కొలుస్తూ..“గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో“ అంటూ మహిళలు, యువతులు బతుకమ్మ చుట్టూ చప్పట్లు కొడుతూ భక్తితో పాడిన పాటలు, ఆడిన ఆటలు పల్లెల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆటపాటల కోలాహలంతో మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.

